



సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

బుధవారం 18 జూన్ 2025 పేజీలు 11


## 42 శాతం రిజర్వేషన్లతోనే

# ఎన్నికలు జరపాలి

- రిజర్వేషన్లను 42 శాతం పెంచేవరకు వదిలిపెట్టం
- బీసీలు ఉద్యమాలకు సిద్ధంగా ఉండాలి
- కామారెడ్డి డిక్లరేషన్ కనబడటం లేదా
- అన్ని పార్టీల మద్దతును కూడగట్టాలి
- బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య



హిమాయత్‌నగర్, మేజర్‌న్యూస్ : బిసి రిజర్వేషన్లు 42 శాతానికి పెంచే వరకు వదిలిపెట్టమని, పెంచిన రిజర్వేషన్లతోనే స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృాఎష్ణయ్య పేర్కొన్నారు. ఉద్యమాలను గ్రామస్థాయి వరకు విస్తరింప చేయడానికి బీసీలు సిద్ధంగా ఉండాలని పిలువునిచారు. మంగళవారం బషీర్ బాగ్ దేశోద్ధారక భవన్ లో సంఘం రాష్ట్ర అధ్యక్షులు నీల వెంకటేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆర్.కృాఎష్ణయ్య మాట్లాడారు. బీసీ రిజర్వేషన్లను పెంచడానికి ప్రభుత్వానికి గల ఇబ్బందులు ఏమిటి? వాటిని అధిగమించడానికి ఎలాంటి చర్యలు తీసుకోవాలి? దీనికి అన్ని పార్టీల మద్దతు ఎలా కూడగట్టాలి? అనే అంశ అంశాలపై ప్రభుత్వ ఏనాడైనా ఆలోచించిందా? ఆ దిశగా చర్యలు తీసుకుందా అని ప్రశ్నించారు.

మిగతా 2లో

## లంచం తీసుకుంటూ...
## ఏసీబీకి పట్టుబడిన చర్లపల్లి ఏఈ స్వరూప

కాప్రా, మేజర్ న్యూస్: లంచం తీసుకుంటూ...రెడ్ హ్యాండెడ్ గా చర్లపల్లి ఏఈ స్వరూప ఏసీబీకి పట్టుబడ్డారు. వివరాలిలా ఉన్నాయి.జిహెచ్ఎంసి కాప్రా సర్కిల్ కార్యాలయంలో పని చేస్తున్న చర్లపల్లి ఏఈ స్వరూప,రామ్ రెడ్డి అనే కాంట్రాక్టర్ కు బిల్లులు చెల్లించడానికి లక్ష 20 వేల రూపాయలు డిమాండ్ చేశారు. ఇదే విషయమై సదరు కాంట్రాక్టర్ ను ఒత్తిడి చేయడంతో గత్యంతరం లేని పరిస్థితిలో ఆయన ఏసీబీని ఆశ్రయించారు. మంగళవారంకాప్రా మున్సిపల్ కార్యాలయం వద్ద ఏఇ కు లక్ష 20 వేల రూపాయలు ముట్టచెప్పారు..గేటు దాటేలోపు ఏఈ స్వరూప ను ఏసీబీ అధికారులు అదుపులోకి తీసుకొని ఆమె వద్ద నుంచి లక్ష 20 వేల రూపాయలు స్వాధీనం చేసుకున్నారు.



## పెంచిన బస్సుపాస్ ఛార్జీలను తగ్గించాలి'
### ఏబీవీపీ డిమాండ్



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : పెంచిన బస్సుపాసు ధరలను తగ్గించాల నికోరుతూ ఏబీవీపీ విద్యార్థులు ఆర్టీసీక్రాస్‌రోడ్స్‌లోని బస్ భవన్ ముట్టడి చేసారు. ఈనెల 11న కూడా ఏబీవీపీ ధర్నా చేసారు. ఇది రెండోసారి ధర్నా చేయడం. ధర్నాచేస్తున్న విద్యార్థులను పోలీసులు అరెస్టు చేసారు.ఎకాడమిక్ ఇయర్ పారంభమవుతున్న సందర్భంలో

మిగతా 2లో

# అభివృద్ధి పనులే లక్ష్యం

- వర్షాకాలం ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడండి
- నాలాలు, డ్రైనేజీలు, స్మశానవాటికలను పరిశీలించిన ఎమ్మెల్యే
- పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయండి
- ఎమ్మెల్యే మాధవరం, కార్పొరేటర్ సబిహాగౌసుద్దీన్



అల్లాపూర్, మేజర్‌న్యూస్ : కూకట్‌పల్లి నియోజకవర్గం అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్నానని గత 12 సంవత్సరాలుగా ఎన్నో అభివృద్ధి పనులు పూర్తి చేసానని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. మంగళవారం అల్లాపూర్ డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే మాధవరం, స్థానిక కార్పొరేటర్ సబిహాబేగం, మేడ్చల్‌జిల్లా మైనారిటీ అధ్యక్షుడు మహ్మద్ గౌసుద్దీన్, సంబంధిత అధికారులు ఇంజినేరింగ్, వాటర్ వర్క్స్, శానిటేషన్, విద్యుత్ అధికారులు శ్రీ వివేకానంద నగర్ వార్డు కార్యాలయంలో సమస్యలపై సమావేశం నిర్వహించారు. సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆయన కోరారు. అనంతరం యూసుఫ్ నగర్ స్మశానవాటికను పరిశీలించి మౌలిక సదుపాయాలకు ఇబ్బంది లేకుండా చూడాలని అధికారులకు సూచనలు చేశారు.

మిగతా 2లో

# రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యత

- ప్రభుత్వ పాఠశాలలో చదివి పాఠశాలకు మంచి పేరును తీసుకోరావాలి
- అక్షరమాల చదివించిన జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు బాగా చదివి పాఠశాలలకు, ఉపాధ్యాయులకు,తల్లిదండ్రులకు మంచి పేరును తీసుకురావాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి అన్నారు. మంగళవారం బంజారహిల్స్‌లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పాఠశాలలోని టాయిలెట్, హ్యాండ్ వాష్‌ను పరిశీలించి పరిసరాలను పరిశుభ్ర ంగా ఉంచాలని, ప్రాథమిక,ఉన్నత పాఠశాలలో ఎంత మంది పిల్లలు ఉన్నారని ,పూర్తిస్థా యిలో ఉపాధ్యాయులు ఉన్నారా

మిగతా 2లో

# ప్రజా సమస్యల పరిష్కారానికి నిబద్ధతతో పోరాటం చేస్తున్న ఏకైక పార్టీ సిపిఐ

## ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం




హయత్ నగర్, మేజర్ న్యూస్: ప్రజా సమస్యల పరిష్కారానికి నిబద్ధతతో పోరాటం చేస్తున్న ఏకైక పార్టీ సిపిఐ అని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు. మంగళవారం భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) హయత్ నగర్ మండల కమిటీ ఆధ్వర్యంలో 10వ మండల మహాసభను హయత్నగర్ పద్మావతి ఫంక్షన్ హాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ మహాసభకు ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి కామ్రేడ్ సామిడి వంశీ వర్ధన్ రెడ్డి, మండల సహాయ కార్యదర్శి కామ్రేడ్ మర్రి శోభన్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్రచారి, ఎల్బీనగర్ నియోజకవర్గ కార్యదర్శి సామిడి శేఖర్ రెడ్డి హాజరై మహాసభను ఉద్దేశించి ప్రసంగించారు. అంతకు ముందు భారీ ర్యాలీ నిర్వహించి పార్టీ జెండాను ఎగురవేశారు. అనంతరం మహాసభను ప్రారంభించిన ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి ఉద్యమాలే మార్గమని, ఆ మార్గంలో నిబద్ధంగా పోరాటం చేస్తున్న ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని తెలిపారు. భూ పోరాటాల్లో భాగంగా వేలాది మంది నిరుపేదలకు ఇళ్ల పట్టాలు, భూములపై హక్కులు కల్పించిన ఘనత సీపీఐకే చెందుతుందని గుర్తు చేశారు. వందేళ్ల చరిత్ర గల కమ్యూనిస్టు పార్టీ దేశ స్వాతంత్ర ఉద్యమంలో, ప్రత్యేకించి తెలంగాణ సాయుధ పోరాటంలో కీలకపాత్ర పోషించిందని గుర్తు చేశారు. సిపిఐ శత జయంతి ఉత్సవాల సందర్భంగా వాడవాడనా వేడుకలు నిర్వహిస్తున్నారని తెలిపారు ఈ మహాసభలో మండల కార్యదర్శి శేషరాజుపల్లి శ్రీదేవి, సహాయ కార్యదర్శి బొంగు అరుణ్ కుమార్ గౌడ్, మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు రమావత్ సక్రు నాయక్, ఏఐవైఎఫ్ మాజీ జిల్లా అధ్యక్షుడు పోలోజు లక్ష్మణ్, వివిధ శాఖ కార్యదర్శులు, ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మధుయాష్కి గౌడ్‌ని కలిసిన ఉప్పల



హయత్ నగర్, మేజర్ న్యూస్: టిపిసిసి క్యాంపెయిన్ కమిటీ చైర్మన్ మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ ని టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్ గుప్తా మర్యాద పూర్వకంగా కలిశారు. మంగళవారం ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన ఉప్పల శ్రీనివాస్ గుప్తని మధుయాష్కి గౌడ్ అభినందించారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషిచేయాలని ఆయన సూచించారు.

# వర్షాకాలం దృష్ట్యా పరిసరాల పరిశుభ్రతకు మరింత ప్రాధాన్యం : కార్పొరేటర్ శ్రవణ్

## మల్కాజిగిరి డివిజన్‌లో స్పెషల్ శానిటైజేషన్ డ్రైవ్ ప్రారంభం

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: వర్షాకాలం దృష్టిలో ఉంచుకుని పరిసరాల పరిశుభ్రతకు మరింత ప్రాధాన్యం ఇస్తున్నామని మల్కాజి గిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్ అన్నారు. గ్రేటర్ కమిషనర్ ఆదేశాలు మేరకు మంగళ వారం మల్కాజిగిరి సర్కిల్ శానిటేషన్ విభాగం ఆధ్వర్యంలో మల్కాజిగిరి డివిజన్ లో 'స్పెషల్ శానిటైజేషన్ డ్రైవ్' కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్, మల్కాజిగిరి సర్కిల్ ఉపకమిషనర్ రాజు, మెడికల్ ఆఫీసర్ మంజుల, శానిటరీ సూపర్ వైజర్ శ్రీనివాస్, వాటర్ వర్క్స్ మేనేజర్ తేజస్విని లతో కలిసి డివిజన్ పరిధిలోని భ్రమరాంబికా నగర్, విమలదేవినగర్, విష్ణుపురి, శివపురి, రాజీవ్ గాంధీ నగర్ తదితర కాలనీలలో పర్యటించారు. పారిశుద్ధ్య సిబ్బంది చేత రోడ్ పై పారవేసిన చెత్త చెదారం, ఇతర వ్యర్థాలను తొలగింపజేశారు.పలు చోట్ల సిల్ట్ , కుంగి పోయిన మాన్ హోల్స్ ను పరిశీలించి రిపేర్ చేయాలని కార్పొరేటర్, జలమండలి అధికారులకు సూచించారు. అపరిశుభ్రంగా మారిన విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ల వద్ద శుభ్రం చేయించాలని ట్రాన్స్ కో అధికారులను కార్పొరేటర్ కోరారు. రోడ్ల నిర్మాణం సమ యంలో వదలి వేసిన



వ్యర్థాలను అక్కడ నుంచి తక్షణమే తొలిగించాలని కార్పొరేటర్,ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో లైన్ మెన్ బద్రీనాథ్, హార్టికల్చ ర్ రాజు, ఎంటమాలజీ ఏఈ వనజ, రమేష్, ప్రణయ్, తేజ, ఎస్ఎఫ్ఏ గిరి, కాలనీవాసులు ప్రదీప్, సోమా శ్రీనివాస్, జైకృష్ణ, రవి, నాని, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై ఇంటింటి ప్రచారం




మల్కాజిగిరి,మేజర్ న్యూస్: ప్రధాని నరేంద్ర మోది 11 సంవత్సరాల వికసిత భారత్ సేవ, సుపరిపాలన, పేదల సంక్షేమ కార్యక్రమా లను వివరిస్తూ మంగళవారం గౌతంనగర్ డివిజన్ పరిధిలోని దయానంద నగర్ లో బీజేపీ నాయకులు ఇంటి ఇంటికి వెళ్లి కర పత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్య క్షుడు శ్రీనివాస్ ముదిరాజ్, బిజెపి సీనియర్ నాయకులు ఘన, రాకేష్, ప్రకాష్, బలరాం, అరవింద తదితరులు పాల్గొన్నారు

# అభివృద్ధి పనులే లక్ష్యం



**మొదటి పేజీ తరువాయి :** రాజీవ్‌గాంధీ నగర్ నాలాను, డ్రైనేజీని పరిశీలించి జరుగుతున్న పైప్‌లైన్ పనులను పూర్తి చేసి మట్టి పోసి చెట్లు నాటి సుందరీకరణ చేసే విధంగా మొక్కలు నాటాలని కోరారు. అనంతరం వార్డు కార్యాలయంలో డివిజన్‌లో ప్రతి బస్తీలో ఉన్న సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని కోరారు. ప్రతి బస్తీలో ఉన్న సమస్యలను సంబంధిత అధికారులతో పర్యవేక్షించి తక్షణమే పరిష్కరించాలని ఆయన కోరారు. అల్లాపూర్ డివిజన్ ఒకప్పుడు ట్రాఫిక్ సమస్యతో ఉండేదని, వర్షం వస్తే బురదతో అస్తవ్యస్తంగా ఉండేదని కానీ నేడు ఆ పరిస్థితి లేదన్నారు. ఎక్కడికక్కడ సిసి రోడ్లు నిర్మించుకున్నామని, అలాగే నీటి సమస్యను పరిష్కరించామని, భూ గర్భ డ్రైనేజీ వ్యవస్థను అభివృద్ధి చేసుకున్నామని తెలిపారు. ఇంకా కొన్ని చోట్ల ఉన్న పెండింగ్ పనులను కూడా త్వరగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. మైసమ్మ చెరువును అత్యంత సుందరీకరణగా తీర్చిదిద్దేందుకు 66 కోట్ల రూపాయలతో పనులు చేపట్టామని, డ్రైనేజీ, వాటర్ ఎట్టిపరిస్థితుల్లో చెరువుల్లో కలవకుండా పటిష్ట ప్రణాళికలు చేపట్టామని తెలిపారు. సఫ్దర్‌నగర్, రాజీవ్‌గాంధీ నగర్ ప్రాంతాల్లో కట్ట నిర్మించడం వల్ల అక్కడ నీరు నిలవకుండా ఉంటుందని వర్షాలు వచ్చినా కూడా ఇటువంటి ఇబ్బంది లేకుండా ఉంటుందని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పది ఏళ్ల పాలనలో అల్లాపూర్ డివిజన్‌లో ముస్లిం, హిందూ స్మశాన వాటికలు, కమ్యూనిటీహాల్స్, పార్కులు, ఇండోర్ స్టేడియంలు, సిసి రోడ్లు, నీటిపైపులైన్లు, డ్రైనేజీ వ్యవస్థను దాదాపు 80శాతం పూర్తి చేసుకోగలిగామని అన్నారు. ఇంకా పెండింగ్ పనులను త్వరలోనే పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు ఇంజినీరింగ్, వాటర్ వర్క్స్, శానిటేషన్, విద్యుత్ అధికారులు, బీఆర్ఎస్ నాయకులు, బస్తీ అధ్యక్షులు, ఏరియా సభ సభ్యులు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యత

**మొదటి పేజీ తరువాయి :**

లేక ఏమైన ఖాళీలు ఉన్నాయా అని అడిగితెలుసుకున్నారు. పాఠశాల నేమ్ బోర్డును వ్రాయించాలని,పాఠశాలలోని 1వ తరగతి,4వ తరగతి క్లాస్ రూమ్‌లను సందర్శించి, పిల్లలతో టెస్ట్ బుక్స్‌ను చదివించి,వ్రాయించి, వారి పరిజ్ఞానంను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారిణి ఆర్. రోహిణి,డిప్యూటీ ఏడ్యుకేషనల్ ఆఫీసర్ శామ్యూల్ రాజ్,మల్లయ్య,పాఠశాల ప్రధానోపాధ్యాయులు,టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ వెంకటేశ్వర స్వామి అష్టమ వార్షిక బ్రహ్మోత్సవాలు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : నిజాంపేట్ కార్పొరేషన్ పరిధి హిల్ కౌంటీ లోని శ్రీ వెంకటేశ్వర దేవస్థానం నందు మంగళవారం దేవాలయ అష్టమ వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కలియుగ ప్రత్యక్ష దైవం ఆ వెంకటేశ్వరుడి కరుణా కటాక్షాలతో ప్రజలంతా ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రెసిడెంట్ రాజేందర్ రెడ్డి, కోశాధికారి శ్రీదేవి, సభ్యులు భూపాల్ రెడ్డి, అజయ్ సాగి, పరిమళ, నిజాంపేట్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, మాజీ కౌన్సిలర్లు కాసాని సుధాకర్, గాజుల సుజాత, కో ఆప్షన్ సభ్యులు చంద్రగిరి సతీష్, బిఆర్ఎస్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ సాంబ శివ రెడ్డి, నాయకులు ఆనంద్ రెడ్డి, ప్రదీప్ తాళ్లూరి, మహమ్మద్ సలీమ్ తదితరులు పాల్గొన్నారు.

# 24న రసమయి సభ

రసమయి(డా. ఎం కే రాము); డా. పైడి లక్ష్మయ్య ట్రస్ట్ ఆధ్వర్యంలో పురస్కారాల ప్రదానోత్సవం ఈనెల 24న త్యాగరాయగానసభ లో సా.6 లకు నిర్వహించనున్నారు.కీవీ చౌదరి ;మంతెన వెంకట రామరాజు ; నామా చంద్రబాబు నాయుడు ; డా. శరత్ జ్యోత్స్నారాణి -లకు డా. పైడి లక్ష్మయ్య; డా. పి . ఎల్. సంజీవరెడ్డి స్మారక పురస్కారాలను ప్రధానం చేస్తున్నారు.పద్మభూషణ్ కే.పద్మనాభయ్య;ఐ ఆర్ ఎస్ ( రి) ఎం. నరసింహప్ప ; పద్మశ్రీ డా. ఎ ఎస్ నారాయణ అతిథులుగా హాజరవుతున్నారు. నందమూరి నవోదయం సంగీత నాటక రూపక ప్రదర్శన వుంటుందని డా. ఎం కే రాము పేర్కొన్నారు.: **ముషీరాబాద్ మేజర్ న్యూస్**

# పెంచిన బస్సుపాస్ ఛార్జీలను తగ్గించాలి

**మొదటి పేజీ తరువాయి :** విద్యార్థులకు సరైన బస్సు సౌకర్యాలు కల్పించాలని, బస్సులను పెంచాలని కోరారు. కాలేజీ,బడుల వేళలకు అనుకూలంగా బస్సు సౌకర్యాలను పెంచాలని కోరారు. విద్యార్థులకు సరిపడ బస్సులు లేక విద్యార్థు లు డ్రాపౌట్స్ పెరుగుతున్నాయని అన్నారు.దీనికి తోడు తాజాగా విద్యార్థులపై ఆర్థికభారం మోపుతూ బస్సు పాస్ ఛార్జీలను పెంచడం పట్ల విద్యార్థులు తీవ్ర నిరసన వ్యక్తం చేసారు.ఇప్పటివరకు తెలంగాణజాగృతి ఎమ్మెల్సీ కవిత, సీపీఎం ,ఆమ్ఆద్మీపార్టీ, ఏబీవీపీ బస్‌పాస్ ఛార్జీల పెంపుపై ధర్నా నిర్వహించాయి.

# 42 శాతం రిజర్వేషన్లతోనే ఎన్నికలు జరపాలి

**మొదటి పేజీ తరువాయి :**

ప్రభుత్వానికి పెంచాలని చిత్తశుద్ధి ఉంటే అన్ని వర్గాలు, అన్ని పార్టీల మద్దతు కూడ గట్టే దిశగా ప్రయత్నాలు జరపాలని, ఎందుకు ఆ ప్రయత్నం చేయడం లేదన్నారు. ప్రభుత్వానికి కామారెడ్డి డిక్లరేషన్ ఎన్నికల మేనిఫెస్టో ప్రకారం, అమలు చేయాలని చిత్త శుద్ధి ఉంటే అన్ని పార్టీలతో, బీసీ సంఘాల నాయకులతో చర్చించి అందరిని కూడగట్టి అమలు చేయాలని కోరారు. పెంచితే కోర్టులు కొట్టేస్తాయని ఊహాగానాలు వద్దన్నారు. పెంచితే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుంది కానీ బీసీ సంఘాలకు కాదన్నారు. స్థానిక సంస్థల్లో బిసి రిజర్వేషన్లు పెంచే అధికారం రాజ్యాంగం ప్రకారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉందన్నారు. ఈ సమావేశంలో నాయకులు జి.అనంతయ్య, జిల్లపల్లి అంజి, వేముల రామకృష్ణ, మధుసూదన్, పగిళ్ల సతీష్, మోదీ రామ్ దేవ్, నిఖిల్ పాటిల్, కె.శివకుమార్, సి.మణికంఠ, కె. లింగం ముదిరాజ్, రవి యాదవ్, మురళి, కౌశిక్, బాలయ్య, సుప్రజ పాల్గొన్నారు.

# ఆషాఢ బోనాల ఉత్సవాలతో తెలంగాణ ఖ్యాతి విశ్వ వ్యాప్తం కావాలి

- తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడేలా బోనాల ఉత్సవాల నిర్వహణ
- భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా పకడ్బందిగా ఏర్పాట్లు చేయాలి
- జూన్,26న గోల్కొండ కోటలోని శ్రీ జగదాంబ మహంకాళి అమ్మవారి ఆలయంలో తొలి బోనం ప్రారంభం-రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఆషాడ బోనాల ఉత్సవాలతో తెలంగాణ ఖ్యాతి విశ్వ వ్యాప్తం కావాలని,బోనాల ఉత్సవాలకు విచ్చేసే భక్తులకు ఏలాంటి అసౌకర్యం కలుగకుండా పూర్తి ఏర్పాట్లు చేపట్టాలని రాష్ట్ర బి.సి.,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం గోల్కొండ కోట ఆవరణలో పోలీస్,రెవెన్యూ, ఆర్. అండ్ బి.,విద్యుత్,దేవా దాయ, వైద్య ఆరోగ్య, బల్దియా,అగ్ని మాపక,టూరిజం ,సమాచార శాఖ అధికారులతో శ్రీ జగదాంబ మహంకాళి దేవస్థానంలో బోనాల కార్యక్రమం ఏర్పాట్లపై నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆయన పాల్గొని సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ బోనాల ఉత్సవాల సందర్భంగా ప్రజలకు,భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా ప్రతిష్ట ఏర్పాట్లు చేయాలని ఆయన ఆదేశించారు. ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీసులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని, ఆర్. అండ్ బి. భక్తులకు ఇబ్బంది కలుగకుండా భారీగా బారికేడ్లను టాయిలెట్స్‌ను ఏర్పాటు చేయాలన్నారు. రెప్పపాటులోకూడా కరెంట్ పోకుండా నిరంతరం విద్యుత్ శాఖ విద్యుత్‌ను సరఫరా చేయాలని ,రెవెన్యూ శాఖ ఏర్పాట్లను పర్యవేక్షించాలని, బోనాలు ప్రశాంతంగా జరిగేలా అన్ని శాఖలు సమన్వయంతో సేవాభావంతో పనిచేయాలని ఆయన సూచించారు. చాలా సంవత్సరాలుగా హైదరాబాద్ షాన్‌గా గోల్కొండ నుంచి తొలి బోనం జూన్,26వ తేదిన ప్రారంభం అవుతుందని, ఏలాంటి లోటుపాట్లు లేకుండా భక్తులకు అసౌకర్యం కలుగకుండా ఈ ఉత్సవాలను జరుపుకోవాలన్నారు. అధికారులు బాధ్యతగా ఉంటూ అమ్మవారికి సేవ చేసుకునే అవకాశం దొరికిందని,బాధ్యతగా నిమగ్నమైన పనిచేయాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డిగారు బోనాల ఉత్సవాలకోసం రూ.20కోట్ల నిధులను కేటాయంచారని ,ఎం.సి.హెచ్.ఆర్.డి.లో ఇప్పటికే బోనాల ఉత్సవాలపై రివ్యూ చేసుకున్నామన్నారు. ప్రముఖ దేవాలయాలకు,ప్రముఖులు అమ్మవారికి ప్రత్యేకంగా పట్టు వస్త్రాలను సమర్పిస్తారని, అమ్మవారి దయవల్ల తెలంగాణలో సమృద్ధిగా వర్షాలతో పాడి పంటలతో మంచి వ్యాపారాలతో అంతా మంచి జరగాలని అమ్మవారిని వేడుకుందామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పర్యాటకులు తొలి బోనంను గోల్కొడలో జరిగే ఉత్సవాల్లో పాల్గొనేలా చేయాలని,సాంకేతిక పెరిగిన ఆషాడ మాస బోనం నెత్తిమీద పెట్టుకుని వస్తున్నామని, గోల్కొండ బోనాలకు అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. పోలీసులు ఏక్కడకూడ ఇబ్బందులు లేకుండా భద్రత చర్యలు చేపట్టాలని, కోటకింద భక్తుల క్యూ ఏక్కువగా ఉంటుందని,బారికేడ్లు ఏర్పాటు చేసి,జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. బల్దియా అధికారులు శానిటేషన్ సిబ్బందిని భారీగా ఉండేలా చూసుకోవాలని, తాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని, నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని, అదనంగా జనరేటర్లు ఏర్పాటు చేయాలన్నారు. హెల్త్ క్యాంపులు, అంబులెన్స్‌లు ఏర్పాటు చేయాలని, షీ టీమ్‌లు ఏర్పాటు చేసి,మహిళలకు ఇబ్బందులు లేకుండా పర్యవేక్షణ చేయాలన్నారు. అగ్ని ప్రమాదాలు జరగకుండా ఫైర్ విభాగం అప్రమత్తంగా ఉండి, అగ్నిమాపక వాహనాలను సిద్ధంగా ఉంచుకోవాలని, గోల్కొండకు ఆర్టీసి హైదరాబాద్‌లోని బస్ స్టాప్‌లనుంచి ప్రత్యేకంగా బస్సులు ఏర్పాటు చేయాలని,మహిళలకు ఉచితంగా బస్సులు ఉన్నందున,భక్తులు ఏక్కువగా వచ్చే అవకాశం ఉందన్నారు. సమాచార ప్రసార శాఖ లైవ్ టెలికాస్ట్ చేస్తుందని,సాంస్కృతిక శాఖతో సమనవ్యం చేసుకోవాలని, టూరిజంనుంచి హరిత హోటల్‌లు, లేక్స్ టూరిజం స్పాట్స్‌పై డిస్ ప్లే చేయాలన్నారు. బోనాల ఉత్సవాలు విజయవంతం చేయడానికి ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని ప్రజల సహకారం ప్రభుత్వానికి పూర్తిగా ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు అనిల్‌కుమార్,కార్వాన్ ఏమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్,మేయర్ గద్వాల విజయలక్ష్మి,డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి,హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి,అదనపు కలెక్టర్ జి. ముకుందరెడ్డి,డి.సి.పి. చంద్రశేఖర్,ఆర్డీవోలు కె. రామకృష్ణ,పి. సాయిరాం,వివిధ దేవాలయాల చైర్మన్లు, తహసిల్దార్లు, దేవాదాయ శాఖ అధికార,సిబ్బంది,వివిధ శాఖల అధికార,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా రెయిన్‌బో చిల్డ్రన్స్ ఫిలిం సొసైటీ 6వ ఆవిర్భావ దినోత్సవం, ఎన్టీఆర్ అవార్డ్స్ వేడుక





హైదరాబాద్, మేజర్‌న్యూస్: అంగరంగ వైభవంగా జరిగిన రెయిన్‌బో చిల్డ్రన్స్ ఫిలిం సొసైటీ 6వ ఆవిర్భావ దినోత్సవం, ఎన్టీఆర్ అవార్డ్స్ వేడుక ఆదివారం కూకట్ పల్లిలోని భారత్ వికాస్ పరిషత్ ఆడిటోరియంలోచిల్డ్రన్స్ కల్చరల్ ప్రోగ్రాం అండ్ కాంపిటీషన్స్, ఏకపాత్రాభినయం పోటీలు జరిగాయి. ఈ కాంపిటీషన్స్‌లో అధిక సంఖ్యలో పిల్లలు పాల్గొని వాళ్ళ వాళ్ళ నటనా చాతుర్యాన్ని ప్రదర్శించారు. ఈ ప్రదర్శనలో పిల్లలు క్లాసికల్, సెమీ క్లాసికల్, వెస్ట్రన్, ఫోక్ వంటి తదితర డాన్సులు ప్రదర్శించి విజేతలుగా నిలిచి సెలబ్రిటీస్ చేతుల మీదుగా పార్టిసిపేషన్ సర్టిఫికెట్స్, మెమొంటోస్ అందుకున్నారు. ఈ వేడుకలో చీఫ్ గెస్ట్ గా బిక్క వల్లి సత్యానందం, హానర్ ఫుల్ గెస్ట్‌గా జెమిని సురేష్, నందకిషోర్ , స్పెషల్ గెస్ట్‌గా మైథిలి, గెస్ట్‌లుగా రమేష్ కృష్ణ, పునర్వి పాల్గొని పిల్లల గురించి చాలా చక్కగా ప్రసంగించారు. పిల్లల్లో ఉన్న నటనా చాతుర్యాన్ని వాళ్ళ తల్లిదండ్రులు ప్రోత్సహించి వాళ్ళని మంచి కళాకారులుగా తీర్చిదిద్దాలని వారు అన్నారు. రెయిన్‌బో చిల్డ్రన్స్ ఫిలిం సొసైటీ ఎన్టీఆర్ జయంతిని పురస్కరించుకొని 12 మందికి ఎన్టీఆర్ అవార్డ్స్ ఇచ్చారు. ఈ అవార్డ్స్ కొత్తపల్లి సీతారాంకు, బ్రహ్మచారికి మరికొందరికి ఇచ్చారు. బ్రహ్మచారి లేడి గెటప్పులో ఏకపాత్రాభినయం చేసి అందరినీ ఆకట్టుకున్నారు. ప్రధాన కార్యదర్శి అయిన మోహన్ చిల్డ్రన్ ఫిలిం డైరెక్టర్, ప్రొడ్యూసర్ అయిన కె. మోహన్ ఈ కార్యక్రమాన్ని చాలా అద్భుతంగా నిర్వహించారు. ఆరో వార్షికోత్సవాన్ని బాగా చేయాలని తపనతో పిల్లలందరికీ మంచి ప్రోత్సాహం ఇచ్చి వాళ్లతో మంచి ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. వచ్చిన అతిథులందరూ మోహన్ ఇంత మంచి కార్యక్రమం ఏర్పాటు చేసినందుకు ఆయనను కొనియాడారు. ఇటువంటి మంచి కార్యక్రమం పిల్లల మనోవికాసానికి ఎంతగానో తోడ్పడుతుందని వక్తలు ప్రశంసించారు. కళాకారులను గుర్తించి ఎన్టీఆర్ అవార్డ్స్ ఇవ్వటం అనేది మంచి సంప్రదాయం అని మోహన్‌ను వచ్చిన అతిథులు అభినందించారు. రెయిన్ బో చిల్డ్రన్ ఫిలిం సొసైటీ ఆర్గనైజ్ చేసిన ఈ కార్యక్రమానికి నివేదిత యాంకర్‌గా వ్యవహరించారు.

# వైభవంగా శ్రీశ్రీశ్రీ మావురాల ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవం

కొంపల్లి మేజర్ న్యూస్ : 130 సుభాష్ నగర్ జీడిమెట్ల డిపో వద్ద గల శ్రీశ్రీశ్రీ మావురాల ఎల్లమ్మ దేవాలయంలో శివ హనుమాన్ స్యాండ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం అమ్మవారి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవానికి బిఆర్‌ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వాహకులు ఎమ్మెల్యేని శాలువాతో సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అమ్మదయ ఉంటే అన్నీ ఉన్నట్లేనని, మావురాల ఎల్లమ్మ అమ్మవారి దయతో ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, అసోసియేషన్ నాయకులు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# పార్కుల అభివృద్ధికి కృషి చేస్తా

## కార్పొరేటర్ శ్రీదేవి యాదవ్



కాప్రా, మేజర్ న్యూస్: చర్లపల్లి డివిజన్‌లో పార్కుల అభివృద్ధికి కృషి చేస్తానని కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ అన్నారు. మంగళవారం ఆమె, అధికారులతో కలిసి చర్లపల్లి డివిజన్ పరిధిలోని ఆఫీసర్స్ కాలనీ, విద్య మారుతీ కాలనీ, లక్ష్మీనగర్, వీఆర్ నగర్ కాలనీల్లో పార్కుల అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ మాట్లాడుతూ... ప్రతి కాలనీ లోని పార్క్ లను అభివృధి చేసి ప్రజలకు అందుబాటు లోకి తీసుకుని వస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో యుబిడి సర్కిల్ ఇన్స్పెక్టర్ లోకేష్ కుమార్, డివిజన్ ఇంచార్జి నరేష్ తదితరులు పాల్గొన్నారు

# చిక్కడపల్లిలో ధర్నా





ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః భవన నిర్మాణ సంక్షేమ బోర్డును ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పజెప్పే ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలని కోరుతూ ఏఐటియూసీ తెలంగాణ బిల్డింగ్,కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్(మోటెనర్సింహా, గన్నారావురమేశ్,ఎం.ప్రవీణ్‌కుమార్,పల్లాదేవేందర్‌రెడ్డి)ఆధ్వర్యంలో చిక్కడపల్లిలోని లేబర్ కమిషనర్ కార్యాలయం వద్ద భారీ ధర్నానిర్వహించారు. సంఘీభావంగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ఈ ధర్నాలో పాల్గొని సంఘీభావం తెలిపారు.2009నుండి మన రాష్ట్రంలో లేబర్ డిపార్ట్‌మెంట్‌నుండి కార్మికుల పథకాలు అందుతున్నాయని, ఇప్పుడు ఎలాంటి కారణాలు లేకుండా భీమారంగానికి అప్పజెప్పడం సరికాదని కూనంనేని ఆగ్రహం వ్యక్తం చేసారు.ఏఐటీయూసీ నేతలు-ఎండీ ఇమ్రాన్,మేకల శ్రీనివాస్,పానుగంటి పర్వతాలుతో పాటు రాజు, వెంకటేశ్వర్లు, లక్ష్మీనారాయణ,.పరమేశ్,యాదగిరి తదితరులు ఈ ధర్నాలో పాల్గొన్నారు.

### అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

శంషాబాద్, మేజర్ న్యూస్ (జూన్ 17) : శంషాబాద్ మున్సిపాలిటీ లోని పలు వార్డులో రూ సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను నూతన బీటీ రోడ్డు పనులకు శకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ చేతుల మీదుగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని పేర్కొన్నారు.

IN THE COURT OF HONOUBLE I ADDL. JUNIOR CIVIL JUDGE,CUM VII ADDL. JUDICIAL MAGISTRATE OF FIRST CLASS RANGA REDDY DISTRICT:: AT HAYATHNAGAR

O.S.NO 370 OF 2025

BETWEEN:

1 Bomedi Ramya Reddy W/o. Late Bomedi Sudhakar Reddy, Aged about 39 years, Occ: Housewife, 2. Bomedi Naga Krithan Reddy, S/o. Late Bomedi Sudhakar Reddy, Aged about 15 years, Occ: Student 3. Bomedi Rudransh Reddy S/o. Late Bomedi Sudhakar Reddy Aged about 9 years, Occ: Student. 4.Bomedi Kamalamma, W/oB. Punyam Reddy. Aged about 74 years, Occ: House wife

All are R/o. H.No. 5-5-130, Plot No. 41,42 Hills colony Vanasthalipuram, Ranga Reddy District. .PLAINTIFFS.

AND

1. The Thasildhar,Abdullapurmet Mandal,Ranga Reddy District.

2.ALLCONCERNED ..DEFENDANTS

Please take notice that the above suit is filed for declaration to declare the plaintiffs has legal heirs of Late Bomedi Sudhakar Reddy. The suit is posted to 27.06.2025for appearance if any person or persons having any objection/claims kindly appear either in person or through an advocate in the above Court at 10-30 a.m. on the above said date, as otherwise the matter will be decided on merits.

// By Order of Court//

T. ASHOK , ADVOCATE
Off cum Res: H.No. 7-32/1, Sai nagar Colony, Pedda Amberpet, Hayathnagar, R.R. District.
Cell: 9848267060

# పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయం

**● కార్పొరేటర్ ప్రేమ్ కుమార్ ● నిరుపేదకు తెల్లరేషన్ కార్డు ఇప్పించిన కార్పొరేటర్**



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: పేదల సంక్షే మమే కాంగ్రెస్ ప్రభుత్వం ఏకైక ధ్యేయమని ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ కార్పొరేటర్ వై. ప్రేమ్ కుమార్ అన్నారు. మంగళవారం ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని బిజెఆర్ నగర్ బస్తీకి చెందిన నరసింహ అనే నిరుపేద గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ డయాలసిస్ చేయించుకుంటు న్నాడు. బాధితుడు వివిధ వైద్య సదుపాయా లు పొందేందుకు అవసరమైన తెల్లరేషన్ కార్డ్ లేక పోవడంతో తీవ్ర ఇబ్బంది పడుతు న్నాడు. బిజేఆర్ నగర్ కు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బాబు ద్వారా సమా చారం తెలుసుకున్న కార్పొరేటర్, వెంటనే స్పందించారు. బాధితుడి సమస్యను, తెల్ల రేషన్ కార్డు మంజూరు విషయమై ఆయన, ఏఎస్ఓ తో మాట్లాడారు. వెంటనే ఏఎస్ఓ తెల్లరేషన్ కార్డు అప్రూవ్ చేశారు. మంగళ వారం కార్పొరేటర్ ప్రేమ్ కుమార్, అప్రూవ్ అయిన రేషన్ కార్డు ఆన్ లైన్ పేపర్ ను బాధితుడు నరసింహ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ..రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదల అభ్యున్నతికి పాటుపడుతుందన్నారు. కొత్తగా తెల్ల రేషన్ కార్డులు మంజూరు చేస్తుందని, తద్వారా ఒక్కో మనిషికి నెలకు 6 కిలోలు చొప్పున 3 నెలలకు ఒకే సారిసన్నబియ్యం ఉచితంగా పంపిణీ చేస్తుందని తెలిపారు. బాధితుడు మెరుగైన వైద్య చికిత్స చేయించుకోవాలని, అవసరమైతే మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు సహకారంతో సీఎంఆర్ఎఫ్ మంజూరు చేయిస్తానని హామీని చ్చారు. తమ ధీనస్థితిని గుర్తించి మానవత్వంతో వెంటనే స్పందించి, తెల్లరేషన్ కార్డ్ మంజూరు చేయించిన కార్పొరేటర్ ప్రేమ్ కుమార్ కు, ఏఎస్ ఓకు బాధితుడు నరసింహ, కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నోరి సత్యమూర్తి, సీనియర్ నాయకులు బాబు, సత్యనారా యణ, బ్రహ్మయ్య, రాము, రామకృష్ణ, కిషోర్ తదితరులు పాల్గొన్నారు

## శ్రీ నల్ల పోచమ్మ మాతా మహంకాళి దేవాలయ బోనాల కమిటీ అధ్యక్షుడిగా దోస్తుల శ్రీనివాస్



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : ప్రతి ఏడాది భక్తిశ్రద్ధలతో నిర్వహించే బోనాల ఉత్సవాల సందర్భంగా హైదరాబాద్ సబ్జిమండీలో ఉన్న శ్రీ శ్రీ శ్రీ నల్ల పోచమ్మ దేవి మరియు శ్రీ మాత మహంకాళి దేవాలయాల ఉమ్మడి బోనాల ఉత్సవ కమిటీ 103వ ఉత్సవ సంవత్సరాన్ని పురస్కరించుకొని కీలక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఉత్సవ కమిటీ కొత్త కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన అధ్యక్ష పదవి ఎన్నికల్లో దోర్తుల శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆయనకు కమిటీ సభ్యులందరి మద్దతుతో ఆత్మీయ అభినందనలు వెల్లువెత్తాయి. ఆయన సేవాభావం, సుదీర్ఘ అనుభవం, ఆలయాభివృద్ధికి చేసిన కృషి ఈ పదవికి ఆయన్ని అర్హత పొందేలా చేశాయని సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి గౌరవ సలహాదారులుగా కట్ట రాజయ్య, గూడబోయిన శివ రత్నం, కట్ట శివరాజ్, జలగరి వేణు, బుర్ర వేణు కుమార్ గౌడ్, కట్ట నర్సింగరావ్, అవుశెట్టి శ్యాంసుందర్, గుడుమని అశోక్ కుమార్, గాండ్ల నిరంజన్ బాబు, ప్యాట నందకిషోర్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆలయ అభివృద్ధి, బోనాల ఉత్సవాల ఘనత, భక్తులకు మరింతగా సేవలు అందించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై విస్తృతంగా చర్చించారు. తిరుగులేని సంప్రదాయంగా ఏర్పడిన బోనాల ఉత్సవాలను ఈ ఏడాది మరింత ఘనంగా నిర్వహించాలని నిర్ణయించారు. కొత్తగా ఎన్నికైన కమిటీ ప్రజల నుంచి సూచనలు తీసుకొని పూజా కార్యక్రమాలు, ఊరేగింపులు, సాంస్కృతిక కార్యక్రమాలు, భక్తులకు భద్రత, ట్రాఫిక్ నియంత్రణ వంటి అంశాలపై సమగ్ర ప్రణాళిక రూపొందించనుంది. భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు, అవసరమైన వసతులు కల్పించేందుకు కమిటీ కృషి చేయనున్నట్టు నూతన అధ్యక్షుడు దోర్తుల శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కొత్త కమిటీకి మద్దతు తెలిపారు స్థానిక ప్రజాప్రతినిధులు, సామాజిక సేవకులు, యువకులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని బోనాల ఉత్సవాల విజయవంతానికి సహకారం అందించనున్నట్టు హామీ ఇచ్చారు.

## విద్యార్థులకు బ్యాగ్స్, టిఫిన్ బాక్సుల పంపిణీ




హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : ప్రధాని మోడీ 11 సంవత్సరాల సుపరిపాలన సందర్భంగా గన్ ఫౌండ్రీ కార్పొరేటర్ డాక్టర్ సురేఖ ఓం ప్రకాష్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బ్యాగ్స్ టిఫిన్ బాక్సులు పంపిణీ చేశారు. మంగళవారం సుధాకర్ పైప్స్ యాజమాన్యం సహకారంతో గవర్నమెంట్ బాయ్స్ ప్రైమరీ స్కూల్,ఇసామ్యా బజార్,గవర్నమెంట్ మోడల్ హై స్కూల్ ఆలియా గవర్నమెంట్ హై స్కూల్, మెహబూబియా ప్రభుత్వ పాఠశాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రధాని మోడీ పాలనలో దేశ ఆర్థిక వ్యవస్థ ప్రపంచంలో నాలుగో స్థానంలో నిలిచిందని కొనియాడారు. వరుసగా మూడుసార్లు బిజెపికి అధికారాన్ని కట్టబెట్టిన ప్రజలకు రుణపడి ఉంటామని తెలిపారు. ప్రజలకు సుపరిపాలన అందించేందుకు అహర్నిశలు బిజెపి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఓం ప్రకాష్ బిష్వ , సుధాకర్ పైప్స్ డైరెక్టర్ మీలా సంజయ్ , శ్రీకాంత్, రాకేష్, కార్తీక్, చింటూ, రాజేష్, రేఖ, విమల, స్కూల్ ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

### కార్పొరేటర్ స్వర్ణరాజ్




కాప్రా, మేజర్ న్యూస్: ఉచిత వైద్య శిబిరాలను సద్విని యోగం చేసుకోవాలని కాప్రా డివిజన్ కార్పొరేటర్ స్వర్ణరాజ్ అన్నారు. మంగళ వారం కుషాయిగూడ పీహెచ్ సీ అయోధ్యనగర్ పల్లె దవాఖానలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని కార్పొరేటర్ ప్రారంభించారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ రమాదేవి, డాక్టర్ విజయ రాణి పర్యవేక్షణలో టీబీ, బిపి, షుగర్ పరీక్షలు చేశారు. అవసరమైన వారికి చెస్ట్ ఎక్స్ రే రిపోర్ట్ అందజేశారు. ఎవరికైనా టీబీ ఉన్నటు నిర్ధారణ అయితే, మందులు కూడ కుషాయిగూడలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఇస్తామని వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు మహేందర్ రెడ్డి, సూపర్ వైజర్ శ్యామ్ సుంధర్, 25 మంది ఏఎన్ఎంలు , ఆషా, వర్కర్స్ పాల్గొన్నారు

## సన్మానం



భారత రాష్ట్ర సమితి యువ నాయకులు ముఠా జై సింహ ఇటీవల అమెరికాలో జరిగిన బీఆర్ఎస్ రజతోత్సవ సభలో పాల్గొని తిరిగి స్వదేశానికి చేరుకున్నారు. హైదరాబాద్ శంషాబాద్ లో అడుగు పెట్టగానే.. ముషీరాబాద్ నియోజకవర్గానికి చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు శాలువాలు కప్పి, పుష్ప గుచ్ఛాలతో సత్కరించారు.: **ముషీరాబాద్ మేజర్ న్యూస్**

## జూలై 9 సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

### నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలి : కార్మిక సంఘాల పిలుపు




కాప్రా, మేజర్ న్యూస్: పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం కార్మికవర్గాన్ని బలిచ్చే విధంగా కేంద్ర బీజేపీ ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన 4 లేబర్ కోడ్లను తక్షణమే రద్దు చేయాలని కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘాలు డిమాండ్ చేశాయి. వివిధ కార్మిక సంఘాలతో మంగళవారం కమలానగర్ సీఐటీయూ కార్యాలయంలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న ఐఎన్ టియూసి, ఏఐటీయూసీ, హెచ్ఎంఎస్, సీఐటీయూ, టియూసిఐ, ఐఎఫ్టియూ, బిఆర్టియూ, టిఎన్ టియూసి,ఏజెయూ టియూసి కార్మిక సంఘాల నేతలు మాట్లాడుతూ... జూలై 9న జరగబోయే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. దేశ ప్రజలు, ప్రజాతంత్రవాదులు ఈ సమ్మెకు మద్ధతుగా నిలవాలని కోరారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం లేబర్ కోడ్ల అమలుకు వెనక్కి తగ్గకుండా చర్యలు కొన సాగించడాన్ని కార్మిక సంఘాలు తీవ్రంగా ఖండిం చాయి. లేబర్ కోడ్ల అమలు లోకి రాకముందే జమ్మూ- కాశ్మీర్లో 420 యూనియ న్లను రద్దు చేయడం, కర్ణాటక ప్రభుత్వం లేబర్ కోడ్ల అమలు కు ముందుకెళ్లడం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 8 గంటల పని సమయాన్ని 10 గంటలకు పెంచి, మహిళలను రాత్ర షిఫ్టులో పని చేయాలంటూ నిర్ణయం తీసుకోవడం, ఈ చర్యలు కార్మిక హక్కులకు వ్యతిరేకమని నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక శాఖను మధ్యవర్తిత్వ విభాగంగా మార్చడం, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పేరుతో కార్మిక హక్కులను నిర్వీర్యం చేయడం, ట్రేడ్ యూనియన్ల ను అణచివేసే విధంగా చట్టాలను సరళతరం చేయడం ఇవి కార్మికుల పట్ల కేంద్ర బీజేపీ ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణికి నిదర్శనమన్నారు. పారిశ్రామిక సంబంధాల కోడ్ ద్వారా ఫిక్స్డ టర్మ్ ఎంప్లాయి మెంట్కు చట్టబద్ధత ఇవ్వడం ద్వారా రెగ్యులర్ ఉద్యోగుల భద్రతను సవాల్ కు లోను చేయడమే కాకుండా, 300 మందికి లోపు కార్మికులు ఉన్న సంస్థల్లో యాజమా న్యాలు ప్రభుత్వ అనుమతి లేకుండా ఉద్యోగులను తొలగించుకునే విధానాన్ని కల్పించడాన్ని నేతలు తప్పు బట్టారు.

## లైబ్రరీ ఉద్యోగుల బదిలీలకు గ్రీన్‌సిగ్నల్!

ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ ఉద్యోగులకు రాష్ట్రపతి ఉత్తర్వులు2018-ని వర్తింపజేయనున్నారు. ఈమేరకు మూడునెలల క్రితం రాష్ట్ర ప్రభుత్వానికి పంపిన ఫైల్‌పై సీఎం ఆమోదం తెలిపడంతో లైబ్రరీ ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గ్రంథాలయ సంస్థలో పనిచేస్తున్న 180మంది ఉద్యోగుల బదిలీలు, పదోన్నతులకు లైన్ క్లియరైనట్లైంది. విద్యాశాఖలో కూడా ఈ ఫైల్ క్లియర్ అయినట్లు తెలుస్తుంది. ఈ మేరకు గ్రంథాలయ సెంట్రల్ ఫోరం నేతలు అయోధ్య(అధ్యక్షుడు ),జి.వరప్రసాద్(హైదరాబాద్ జిల్లా కార్యదర్శి), నూర్‌సింగ్(కార్యదర్శి),నరసింహారెడ్డి,కే.యాదయ్య ఓ ప్రకటనలో హర్షం వ్యక్తం చేసారు. పరిషత్ అధ్యక్షులు డా.రియాజ్‌కు ఈమేరకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

# జెడ్సీ హేమంత్ కేశవ్ పాటిల్‌ను కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



కాప్రా, మేజర్ న్యూస్: ఎల్ బీ నగర్ జోనల్ కార్యాలయంలో జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ (ఐఏఎస్) ను మంగళవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చర్లపల్లి డివిజన్ లో నెలకొన్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకుని వెళ్లారు. ఆయా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, అలాగే వర్షాకాలాన్నీ దృష్టిలో ఉంచుకొని వివిధ కాలనీలలో సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఎమ్మెల్యే కోరారు.
దీనికి జెడ్ సీ సానుకూలంగా స్పందించి, త్వరలో నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ చర్లపల్లి డివిజన్ సీనియర్ నాయకులు మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కథక్ నర్తకీమణి, నాట్యగురు - మంగళాభట్‌కు కన్నీటి వీడ్కోలు

రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 17 : కేంద్ర సంగీత నాటక అకాడమి అవార్డు గ్రహీత, ప్రముఖ కథక్ నాట్యగురు మంగళాభట్ అంత్యక్రియలు మంగళవారం మధ్యాహ్నం రెండు గంటలకు జూబ్లీహిల్స్ మహా ప్రస్థానంలో అభిమానులు శిష్యుల అశ్రు నయనాల మధ్య ముగిసాయి. బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 11, మిథిలనగర్ లోని వారి స్వగృహం వద్ద ఆమె భౌతిక కాయాన్ని పలువురు సందర్శించి నివాళులు అర్పించారు. ఆమె శిష్యులు వందలాది మంది కలసి 16 బీట్స్ లో నట్టువాంగం కథక్ "పడంత్" జతులు చదువుతూ తాళం వేస్తూ కన్నీటి వీడ్కోలు పలికారు. ఆమె గురువుగారు దుర్గాలాల్ కుమారులు పండిట్ మోహిత్ లాల్, మోనాలాల్ తో పాటు ఢిల్లీ, ముంబయి నుంచి స్నేహితులు, నృత్య కళాకారులు పెద్ద ఎత్తున తరలి వచ్చి చివరి చూపు చూసి నృత్య నివాళులు అర్పించారు. కవి అందెశ్రీ, తెలంగాణ సంగీత నాటక అకాడమి అధ్యక్షురాలు డా.అలేఖ్య పుంజాల, పూర్వ అధ్యక్షురాలు దీపికారెడ్డి, పద్మశ్రీ అవార్డు గ్రహీత డా.పద్మజారెడ్డి, కేంద్ర సంగీత నాటక అకాడమి అవార్డు గ్రహీతలు నాట్య గురువులు డా.భాగవతుల సేతురామ్, డా.జొన్నలగడ్డ అనూరాధ, డా. వనజా ఉదయ్, రాజేశ్వరి సాయినాథ్, భారతి, రోహిణి కందాల, సీనియర్ ఐఎఎస్ అధికారులు జి. కిషన్ రావు, సునీత భగవత్, చందా పండిట్, లోకేంద్ర శర్మ, తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు. మంగళాభట్ భర్త రాఘవరాజ్ భట్, కుమారుడు మాధవరాజ్ భట్ ను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు. జంట నగరాల్లో కథక్ నాట్యాన్ని ప్రాచుర్యం లోకి తీసుకొచ్చి దేశ విదేశాల్లో గుర్తింపు పొందిన కథక్ నాట్యగురు మంగళాభట్ లేని లోటు తీరనిదని డా.అలేఖ్య పుంజాల నివాళులు అర్పించారు.



# నగర పరిశుభ్రత - మన అందరి బాధ్యత : కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్






శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : బహిరంగ ప్రదేశంలో చెత్త వేయటం చట్టరీత్యా నేరం, మనమందరం కలిసి బస్తీని పరిశుభ్రంగా మారుద్దాం. మనం మారుదాం - మన నగరాన్ని మారుద్దాం అనే నినాదంతో శేరిలింగంపల్లి డివిజన్ గోపినగర్ లో శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మంగళవారం స్థానిక నాయకులతో కలిసి పారిశుధ్యం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. బస్తీలలో పేరుకుపోయిన చెత్తను ఎప్పటికప్పుడు తొలగించడానికి ప్రత్యేక వాహనాలు, సిబ్బందిని ఏర్పాటు చేయాలని అన్నారు. మురుగునీటి వ్యవస్థను శుభ్రం చేయడం, మరమ్మతులు చేయడం, అవసరమైతే కొత్త వ్యవస్థలను ఏర్పాటు చేయాలని సూచించారు. దోమల నివారణకు మందులు చల్లడం, నీటి నిల్వలను తొలగించడం వంటి కార్యక్రమాలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజలకు పారిశుద్ధ్యం యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ, పరిశుభ్రత పాటించేలా అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని తద్వారా పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచడం, ప్రజారోగ్యాన్ని కాపాడటం సాధ్యమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, సీనియర్ నాయకులు యాదా గౌడ్, నర్సింహ గౌడ్, పురం విష్ణువర్ధన్ రెడ్డి, గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, రాజ్ కుమార్, శ్రీకాంత్, ఎస్.ఆర్.పీ బాలరాజ్, నర్సింహా, మల్లేష్ యాదవ్, పెంటయ్య, సాయి, షైబాజ్, పారిశుధ్య సిబ్బంది, స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

# తలపెట్టిన పనులను త్వరగా పూర్తి చేయండి సారు ...

## కమిషనర్ రవి కిరణ్‌కు వినతిపత్రం అందజేసిన కార్పొరేటర్ మహాలక్ష్మి




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ రవికిరణ్ ను హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్ గౌడ్ మంగళవారం కలిసి పలు సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఈ మేరకు ఆమె మాట్లాడుతూ.. డివిజన్లో ప్రజాభివృద్ధి పనులను ప్రారంభించినా, నేటికీ అవి నత్త నడకన సాగుతున్నాయని అన్నారు. విట్టల్ వాడి, నారాయణగూడ, స్ట్రీట్ నెంబర్ 6, 8 ,రామ్ కోఠి, బషీర్బాగ్ వంటి పలు ప్రాంతాలలో సిసి రోడ్లు, కుంగిన ఫుట్ పాత్, మాన్ హెూల్స్ పనులను త్వరగా పూర్తి చేయాలని కోరారు. వర్షాకాలం రానున్న నేపథ్యంలో నత్త నడకన నడుస్తున్న పనులతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉంటుందని తెలిపారు. పనులను శరవేగంగా పూర్తి చేసి డివిజనకి అండగా నిలవాలని ఆమె ఈ సందర్భంగా కమీషనర్ ను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ ఖైరతాబాద్ జనరల్ సెక్రెటరీ అనీష్, నాయకులు సందీప్, శేఖర్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి పేదల పాలిట వరం : ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ : చంపాపేట డివిజన్ పరిధి లోని దుర్గ భవాని నగర్‌కు చెందిన విజయ గుండెకు సంబం ధించిన పలు సమస్యలతో బాధ పడు తున్నారు.అయితే వారి యొక్క ఆర్థిక స్థితులు బాగలేక కుటుం బసభ్యులు ఎల్. బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుదీర్ రెడ్డి ని సంప్రదించారు. వెంటనే స్పందించిన సుదీర్ రెడ్డి అట్టి ఆపరేషన్ కు కావలసిన డబ్బుల వివరాలను ముఖ్యమంత్రి సహాయనిదికి దరఖాస్తు చేయడం జరిగింది.దానికి గాను వారికి 2,00,000(రెండు లక్షల రూపాయలు) ఎల్.ఓ.సీ.చెక్కు మంజూరు కావడం జరిగింది.ఈ సందర్భంగా సుదీర్ రెడ్డి మాట్లాడుతూ పేదల ఆరోగ్య పరిరక్షణకు సీ.యం.సహాయనిధి దోహదపడుతుంది అని అన్నారు.ఈ పథకం పేదలకు ఓ వరం లాంటిది అని అన్నారు.పేద ప్రజలకు నాణ్యమైన అధునాతన వైద్య సేవలను పొందేందుకు సీ.ఎం.సహాయనిది అండగా ఉంటుంది అని అన్నారు.

# మాగంటికి మున్నూరు కాపు సంఘం ఘన నివాళి



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్ : జూబ్లీహిల్స్ శాసనసభ్యులు మాగంటి గోపినాథ్ కి సర్వత్రా నివాళి అర్పిస్తున్నారు. శ్రీ కృష్ణ నగర్ మున్నూరు కాపు సంఘం భవనంలోని క్రీస్తు శేషులు మాగంటి గోపీనాథ్ కి మున్నూరు సంఘం వారిభవనంలో శ్రద్ధాంజలి ఘటించి మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో యూసుఫ్ గూడా కార్పొరేటర్ బండారి రాజ్ కుమార్ పటేల్ సంఘం చైర్మన్ మామిడాల రాజు, అధ్యక్షులు బుడుగు రవీందర్, ఉపాధ్యక్షులు వాసాల తిరుపతి, ప్రధాన కార్యదర్శి అమృత సత్తయ్య, కోశాధికారి బత్తుల సురేష్, మాజీ అధ్యక్షులు పెరిక ప్రభాకర్, కోల శివకుమార్, పెరిక రవీందర్ కుల పెద్దలు మామిడాల కనకయ్య, మంగళారపు రాములు, గాజుల కైలాసం, హరి, శేఖర్, బిర్లా లక్ష్మయ్య, పురుషోత్తం రామరాజు కుల పెద్దలు పాల్గొనడం జరిగింది.

# అనువర్తిత గణితంలో బూర్గుల హారికకు పీహెచ్‌డి



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: హైదరాబాదు లోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, గణిత శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థిని హారిక బూర్గుల డాక్టరేట్ కు అర్హత సాధించారు. హైబ్రిడ్ నియర్ ఆల్జీబ్రా, న్యూట్రోసోఫిక్ నియర్ ఆల్జీబ్రాలోని కొన్ని అంశాలపై ఆమె అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు.ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ గణిత శాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ పి.నరసింహ స్వామి మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు.డాక్టర్ హారిక చేసిన అత్యుత్తమ పరిశోధన ఈ రంగానికి విలువైన అంతర్దృష్టులను జోడిస్తుందని, గణిత శాస్త్రాల పురోగతికి గణనీయంగా దోహదపడుతుందని తెలిపారు. ఆమె సూక్ష్మమైన పని బీజగణిత నిర్మాణాల రంగంలో మరింత అన్వేషణ, అనువర్తనానికి కొత్త మార్గాలను తెరుస్తుందన్నారు. డాక్టర్ హారిక సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు,గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు,సిబ్బంది తదితరులు అభినందించి నట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.గీతం విద్యా నైపుణ్యాన్ని పెంపొందించి, మద్దతు ఇవ్వడమే గాక, జ్ఞానం, ఆవిష్కరణల వృద్ధికి దోహదపడే పరిశోధనలను ప్రోత్సహిస్తోందని తెలియజేశారు.

# హైదరాబాద్ ఐటీ కారిడార్‌లో కైమా కొత్త రుచులకు నాంది



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : నిత్యం కొత్త రుచులకు ఆసక్తి చూపించే భాగ్యనగర వాసులకు ఆహారరంగంలో మరో కొత్త చిరునామా ఏర్పడింది. మాదాపూర్ ఐటీ కారిడార్లోని ప్రఖ్యాత సత్వ నాలెడ్జ్ సిటీలో కైమా అనే నూతన రెస్టారెంట్ను సంస్థ డైరెక్టర్లు నిఖిత, అంకిత, నిఖిల్ ఘనంగా ప్రారంభించారు. దీపప్రజ్వలనతో ప్రారంభమైన ఈ కార్యక్రమంలో పలువురు ఫుడ్ బ్లాగర్లు, సినీ, సాంస్కృతిక రంగాల ప్రముఖులు, ఐటీ ఉద్యోగులు పెద్దఎత్తున హాజరై కొత్త వంటకాలను ఆస్వాదించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ భారతీయ సాంప్రదాయ వంటకాలలో ఆధునికతను జోడించి ప్రత్యేకంగా రూపకల్పన చేసిన మెనుతో వినియోగదారుల మనసు గెలుచుకునేందుకు తమ సంస్థ కట్టుబడి ఉందన్నారు. కైమా మెనులో పంజాబీ, రాజస్థానీ, బెంగాలీ, దక్షిణాది వంటకాలతో పాటు మిడిల్ ఈస్ట్రన్, థాయ్, ఇటాలియన్, కాంటినెంటల్ వంటకాలు కూడా చోటు చేసుకున్నాయి. ప్రతి వంటకంలోనూ స్వచ్ఛత, రుచి, ఆరోగ్యపరమైన అంశాలను సమపాళ్లలో జోడించడం ద్వారా భోజన ప్రియులకు అపూర్వమైన అనుభూతి కలిగించేలా తయారు చేసినట్లు నిర్వాహకులు వివరించారు. ఈ రెస్టారెంట్ లో అంతర్గత డిజైన్, కూర్చోవడానికి ఏర్పాటైన ఆసనాలు, లైటింగ్ వ్యవస్థ, శ్రావ్య సంగీతం వంటి అంశాలు అంతర్జాతీయ ప్రమాణాలతో రూపొందించబడినవని తెలిపారు. కుటుంబసమేతంగా తృప్తికరంగా భోజనం చేసే ప్రదేశంగా కైమా నిలవనుందని, ప్రత్యేక సందర్భాల్లో, సమావేశాల్లో, ఉత్సవాల్లో ఈ స్థలం ఉత్తమ ఎంపికగా ఉండబోతున్నదని వారు పేర్కొన్నారు. ఇందులోని వంటకాలు నిపుణులైన చీఫ్లచే తయారు చేయబడుతుండటం విశేషం. ముఖ్యంగా ప్రతి వంటకాన్ని మెనులో చేర్చేముందు అనేక రుచుల పరీక్షల ద్వారా ఖచ్చితంగా ఎంపిక చేసినట్లు నిర్వాహకులు వివరించారు. ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని తక్కువ కొవ్వు, తక్కువ ఉప్పు, సేంద్రీయ పదార్థాలతో తయారు చేసిన ఐటమ్స్కు ప్రధాన ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా హెల్తీ డైనింగ్కు ఇది సరికొత్త అడుగు అని తెలిపారు. ముంబయి, పుణే నగరాల్లో ఇప్పటికే విజయవంతంగా కొనసాగుతున్న కైమా బ్రాండ్కు ఇది మూడవ శాఖ అని, దక్షిణ భారతదేశంలో తమ తొలి ప్రయోగంగా హైదరాబాద్ను ఎంచుకున్నామని నిర్వాహకులు వివరించారు. నగరంలోని ఐటీ ఉద్యోగులు, యువత, కుటుంబాల నుంచి ఈ రెస్టారెంట్కు ఇప్పటికే మంచి స్పందన లభిస్తున్నదని వెల్లడించారు. ప్రారంభోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక విందులో హాజరైనవారు రుచులను ఆస్వాదిస్తూ తమ అభిప్రాయాలను సోషల్ మీడియా వేదికగా పంచుకుంటున్నారు. ఇకపై ప్రతి ఆహార ప్రియుడి దృష్టికి చేరాల్సిన చిరునామాగా, విశిష్ట రుచుల కోసం వెళ్లాల్సిన గమ్యస్థానంగా కైమా ఎదగనున్నదని నిర్వాహకులు విశ్వాసం వ్యక్తం చేశారు. ఒక్కసారి రుచి చూశాక మళ్లీ మళ్లీ రావాలనిపించేలా వుంటుంది అనే నినాదంతో ప్రారంభమైన ఈ రెస్టారెంట్ త్వరలోనే భాగ్యనగర వాసుల హృదయాల్లో స్థిరపడుతుందని పేర్కొన్నారు. డైనింగ్ అనుభూతికి కొత్త నిర్వచనంగా నిలిచే కైమా ద్వారా హైదరాబాద్కు మరో గొప్ప గౌరవం కలుగుతుందన్న విశ్వాసం వ్యక్తమవుతోంది.

# నలందా విద్యాసంస్థలను సందర్శించిన జర్మనీ రాజకీయ వేత్త డేనియల్ జెర్బిన్







వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: వెంగళరావునగర్‌లోని నలందా విద్యాసంస్థలను జర్మనీ రాజకీయవేత్త, ప్రస్తుత బుండెస్టాగ్ (జర్మన్ పార్లమెంట్) సభ్యుడు డేనియల్ జెర్బిన్ మంగళవారం సందర్శించారు. జర్మనీలోని ఉత్తర రైన్-వెస్ట్ ఫేలియాలో లాండ్టాగ్ (రాష్ట్ర సభ) సభ్యుడిగా, సోల్జర్‌గా సేవలందించిన ఆయన తన అంతర్జాతీయ అనుభవాలను నలందా విద్యార్థులతో పంచుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో జెర్బిన్ తన జీవన ప్రయాణాన్ని విద్యార్థులకు వివరణాత్మకంగా తెలియజేశారు. ఓ సైనికుడిగా ప్రారంభమైన తన ప్రస్థానం, అనంతరం క్రిమినాలజీ ప్రొఫెసర్‌గా మారిన దశలు, రాజకీయాల్లోకి రావడానికి ప్రేరేపించిన అనుభవాలను ఆసక్తికరంగా చెప్పారు. అంతేగాక జెర్బిన్ మాట్లాడుతూ జర్మనీ దేశం ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఇంజినీర్లు, వైద్యులకు అనేక అవకాశాలు కలిగిన వేదికగా ఎదుగుతున్నదని వివరించారు. గ్లోబల్ అవకాశాలపై అవగాహన కల్పిస్తూ, చట్ట వ్యవస్థ, పౌర బాధ్యతలపై విద్యార్థులకు స్పష్టతను ఇచ్చారు. ఆయన జీవిత అనుభవాలు విద్యార్థులకు నిజ జీవితంలో లక్ష్య సాధనకు విలువైన మార్గదర్శకంగా తోడ్పడతాయని ఈ సందర్భంగా నలందా విద్యా సంస్థల ఛైర్మన్ మంతెన శ్రీనివాస రాజా పేర్కొన్నారు. డేనియల్ జెర్బిన్ సందర్శన నలందా విద్యా సంస్థల చరిత్రలో ఒక గౌరవ ఘట్టంగా నిలిచిందని ఆయన తెలిపారు. అనంతరం నలందా విద్యా సంస్థల డైరెక్టర్ మంతెన సూర్యనారాయణ కాశ్యప్ వర్మ మాట్లాడుతూ ఈ కార్యక్రమం విద్యార్థుల్లో అంతర్జాతీయ దృష్టి కోణాన్ని పెంపొందించడంతో పాటు, సాంస్కృతిక మార్పిడి, మేధోవంత అభివృద్ధికి దారితీసే స్ఫూర్తిదాయక మైలురాయిగా నిలిచిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు అడిగిన పలు సందేహాలకు డేనియల్ జెర్బిన్ ఎంతో ఓపికగా సమాధానాలు చెప్పారు. కార్యక్రమంలో నలందా విద్యార్థినీ విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 'సురభి వారధి ఫౌండేషన్' ఆధ్వర్యంలో నోట్ పుస్తకాలు పంపిణీ

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరికి చెందిన సురభి వారధి ఫౌండేషన్ సేవా సంస్థ ఛైర్మన్ డాక్టర్ ఎంబీఆర్ కామేశ్వరరావు ఆధ్వర్యంలో మంగళవారం పేద విద్యార్థు లకు నోట్ పుస్తకాలు, పెన్సిళ్లు ఇతర స్టేషనరీ సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎంబీఆర్ కామేశ్వరరావు మాట్లాడు తూ...ఈ కార్యక్రమానికి దాత అమెరికాలో స్థిరపడిన అంకయ్య 3,000 పుస్తకాలను విరాళంగా అందజేశారని చెప్పారు.సికింద్రా బాద్ రాణిగంజ్ లోని ఫోరమ్ ఫర్ స్ట్రీట్ చిల్డ్రన్లో ఉంటున్న 30 మంది (నర్సరీ నుండి 5వ తరగతి చదువుతున్న) విద్యార్థు లకు 200 షార్ట్ నోట్ పుస్తకాలు, పెన్సిళ్లు, లేబుల్స్, రబ్బరులు, షాప్ నర్సులు, కలర్ పెన్నులు పంపిణీ చేశామన్నారు.తాము చేసే వివిధ సేవా కార్యక్రమాలకు తమ సొంత డబ్బుతో పాటుగా పలువురు దాతలు ఆర్థిక సహాయం అందజేస్తుంటారని తెలిపారు. దాతలు తమ సేవా సంస్థకు అందజేసే ఆర్థిక సహాయాన్ని వారి పేరిట పేదలకు ఉపయోగ కరమైన కార్యక్రమాలకు వినియోగిస్తామని చెప్పారు. దాతలు ఎవరైనా ఉంటే తమకు ఆర్థిక సహాయం




అందజేయాలని, 9652253624 ఫోన్ నెంబర్ లో తమను సంప్రదించాలని సురభి వారధి ఫౌండేషన్ సేవా సంస్థ ఛైర్మన్ డాక్టర్ ఎంబీ ఆర్ కామేశ్వరరావు కోరారు. ఈ కార్యక్ర మంలో హాస్టల్ ఇన్చార్జి భిక్షపతి, సురభి వారధి ఫౌండేషన్ ప్రతినిధులు జి.వెంకట్ రెడ్డి, సునీత తదితరులు పాల్గొన్నారు.

# 'క్లబ్ ఒడిస్సీ'ని ఆవిష్కరించిన రాజపుష్ప ప్రాపర్టీస్



అమీర్ పేట,మేజర్ న్యూస్:నగరంలో అతిపెద్ద క్లబ్ హౌజ్ అయిన క్లబ్ ఒడిస్సీని రాజపుష్ప ప్రాపర్టీస్ ఆవిష్కరించింది. రాజపుష్ప ప్రావిన్షియాలో ఏర్పాటు చేసిన ఈ క్లబ్ హౌజ్ ప్రారంభోత్సవానికి ప్రముఖ బ్యాడ్మింటన్ కోచ్ పుల్లెల గోపీచంద్,రాజపుష్ప ప్రాపర్టీస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డి ముఖ్య ఆహ్వానితులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పది వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో క్లబ్ ఒడిస్సీ నిర్మించామన్నారు.ఇది నివాసితులకు ఆరోగ్యం,ఫిట్నెస్,విశ్రాంతి, సాంస్కృతిక అనుభవాల అసాధారణ సమ్మేళనం అందిస్తుందన్నారు.ప్రావిన్షియా నివాస సముదాయానికి సామాజిక,జీవనశైలి కేంద్రంగా మారుతుందని ధీమా వ్యక్తం చేశారు.

# బహదూర్ పురా ట్రాఫిక్ సీఐ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమం




చార్మినార్, మేజర్ న్యూస్: పాఠశాలల ముందు పిల్లలను తీసుకెళ్లే ఆటోల అడ్డుగోలు పార్కింగ్ తో ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్న విషయం తెలిసిందే. ఈ సమస్యకు చెక్ పెట్టేందుకు బహదూర్ పురా ట్రాఫిక్ సీఐ కరుణ కుమార్ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మంగళవారంనాడు హైదరాబాద్ పాతబస్తీలోని కిషన్ బాగ్ లో గల గ్రీన్ మెడ్స్ పార్క్ స్కూల్, చందులాల్ బారాదారిలోని ప్రోగ్రెస్ స్కూల్ విద్యార్థులను తీసుకెళ్లే ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల పిల్లలను తీసుకెళ్లే ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నియమాలను పాటించాలని, ఆటోలో 6 మంది విద్యార్థులను మాత్రమే అనుమతించాలని, పాఠశాలల ముందు ట్రాఫిక్ రద్దీని నివారించడం కోసం తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కార్యక్రమాలు ఈ సందర్భంగా నిర్వహించారు.

# వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు




చార్మినార్, మేజర్ న్యూస్: వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ వి 102 ఏ రీజియన్-4 ఛైర్మన్ కొత్తూరు జయప్రకాశ్ రావు ఆధ్వర్యంలో డాన్ టూ డెస్క్ కార్యక్రమంలో వేగంగా భాగంగా మంగళవారం పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. ముఖ్య అతిథిగా వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ఉపాధ్యక్షుడు గార్లపాటి సతీష్ హాజరు కాగా కార్యక్రమంలో రీజియన్ ఛైర్మన్ టి. సుజాత రావు, బాదాం కళా కృష్ణ రావు తదితరులు పాల్గొన్నారు. ఇందులో భాగంగా ముషీరాబాద్ లోని స్థానిక సరస్వతి అమ్మవారి ఆలయంలో నాలుగు దేవాలయాలకు సరిపడ వెయ్యి లీటర్ల సామర్థ్యం మంచినీటి ట్యాంకును అందించారు. వాసవి హాస్పిటల్స్ ఆధ్వర్యంలో యోగ మెడికల్ క్యాంపు నిర్వహించి వందలాది మందికి మధుమేహం తోపాటు ఇతర పరీక్షలను నిర్వహించి, అవసమైన వారికి వైద్య సలహాలను అందించారు. మానసిక దివ్యానుగులకు ప్రారంభ దశలోనే గుర్తించే కిట్స్ ను అందించారు. కార్యక్రమం అనంతరం రైతులకు, సైనికులను సన్మానించారు.

# ఇథియోపియా టు హైదరాబాద్‌కు విమానం



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: ఆఫ్రికా ఖండంలో అతిపెద్ద విమానయాన సంస్థ,.ప్రపంచం లో శరవేగంగా విస్తరిస్తున్న ఎయిర్‌లైన్ బ్రాండ్ అయిన ఇథియోపియన్ ఎయిర్‌లైన్స్ భారతదేశం లోని హైదరాబాద్‌కు నేరుగా ప్యాసింజర్ సర్వీస్ మొదలుపెట్టింది. వారానికి మూడుసార్లు నడిచే ఈ విమాన సర్వీసును ఆడిస్ అబాబా బోల్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టులో ప్రభుత్వ సీనియర్ అదికారులు,రాయబారులు, విశిష్ట అతిథులు, విమానయాన రంగానికి చెందిన సభ్యుల సమక్షం లో ఘనంగా జరిగిన కార్యక్రమంలో ప్రారంభించారు.ఈ కొత్త మార్గం ద్వారా..ఆఫ్రియా,భారతదేశాల మధ్య కనెక్టివిటీ మరింత బలోపేతం అవుతుంది .ప్రయాణికులకు మరింత సుఖవంతమైన ప్రయాణ ఆప్షన్లు దొరుకుతాయి.

విమానాల వివరాలు ఇలా ఉంటాయి..

ఈటి 682 ఆడిస్ అబాబా (ఎడిడి) నుంచి హైదరాబాద్ – సోమ,బుధ,శనివారాలు

ఈటి 683 హైదరాబాద్,ఆడిస్ అబాబా, మంగళ, గురు, శనివారాలుఈ కొత్త మార్గాన్ని అధికారికంగా ప్రారంభించిన సందర్భంగా ఇథియోపియన్‌ఎయిర్లైన్స్ గ్రూప్ సీఈఓ మెస్ఫిన్ తస్యూ మాట్లాడుతూ, "హైదరాబాద్ నగరానికి మా కొత్త సర్వీసును ప్రారంభిస్తున్నందుకు చాలా సంతోషంగా ఉంది. భారతదేశంలో మా విమానాలు నేరుగా వెళ్లే ఐదో నగరం అవుతుంది. విమాన సర్వీసులు అందించడంతో పాటు ఈ కొత్త విమానం ఇరు దేశాల మధ్య వాణిజ్య,పర్యాటక బంధాలను బలోపేతం చేయడంలో కీలకపాత్ర పోషిస్తుందని మేం బలంగా నమ్ముతున్నాం అన్నారు.ఈ మార్గంతో ప్రయాణికుల రవాణా సేవలు మరింత సుఖవంతం అవుతాయి. దాంతో పాటు ఇథియోపియన్ ఎయిర్‌లైన్స్ సంస్థ భారత్

, ఈ ప్రాంతంలో తన నెట్‌వర్క్‌ను మరింత విస్తరించేందుకు కొత్త అవకాశాలు పొందుతుంది. ఆఫ్రికాలో అతిపెద్ద విమానయాన సంస్థ అయిన మేం..అంతర్జాతీయ స్థాయి సేవలు అందిస్తున్నాం. వివిధ దేశాల మధ్య బలమైన భాగస్వామ్యాలను నెలకొల్పేందుకు పెరుగుతున్న డిమాండును తీర్చడానికి కట్టుబడి ఉన్నాం" అని తెలిపారు. భారత్ లోఢిల్లీ, ముంబై,బెంగళూరు, అహ్మదాబాద్ ,చెన్నై.. ఈ ఐదు నగరాలకు ఇథియోపియన్ ఎయిర్‌లైన్స్ వారానికి 50కి పైగా ప్రయాణికుల, కార్గో విమాన సర్వీసులు నడిపిస్తోంది. ఇప్పుడు హైదరాబాద్‌కు కొత్త ప్రయాణికుల విమాన సర్వీసు ప్రారంభించడంతో భారతదేశంలో తన ఉనికిని మరింత బలోపేతం చేసుకుని, పెరుగుతున్న డిమాండుకు తగిన సేవలు అందిస్తుంది. హైదరాబాద్ ప్రాంతానికి చెందిన ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బంది లేని ప్రయాణాన్ని అందిస్తుంది.

## భారత్‌తో బలోపేతమైన ఇథియోపియన్ ఎయిర్‌లైన్స్ బంధం




# అధికారులతో కలిసి హాఫీజ్‌పేట్‌లో పర్యటించిన జగదీశ్వర్ గౌడ్





హాఫీజ్ పెట్,మేజర్ న్యూస్ : హాఫీజ్ పెట్ డివిజన్ పరిధిలోని ఫ్లైఓవర్ ,ఈర్ల చెరువులో,ఆర్టీసీ కాలనీ మంజీరా రోడ్డులో, నూతనంగా చేపట్టాల్సిన అభివృద్ధి పనులను జిహెచ్ఎంసీ కమిషనర్క ర్ణన్ ,డిసి మోహన్ రెడ్డి ,జిహెచ్ఎంసీ ఇంజినీరింగ్ ఎస్సీ శంకర్ నాయక్ ,డిఈ శ్రీదేవి,ఏఈ ప్రతాప్,అధికారులతో కలిసి శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,వి జగదీశ్వర్ గౌడ్ పరిశీలించారు. అభివృద్ధికి నిరంతరం చర్చిస్తూ,హైదరాబాద్ నాలుదిక్కుల చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై నిరంతరం జోన్ పరిధిలో సమీక్షలు నిర్వహిస్తున్నామని వి జగదీశ్వర్ గౌడ్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి జీ.హెచ్.ఎం.సి అభివృద్ధిపై స్పష్టమైన అవగాహన ఉందని,శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్ధిపై పక్క ప్రణాళికలు సిద్ధం చేయడం జరుగుతుందని,డివిజన్ల పరిధిలో పెండింగులో ఉన్న పనులు సంబంధిత అధికారులతో కలిసి పూర్తి చేసే విధంగా కృషి చేస్తామని జగదీశ్వర్ గౌడ్ తెలిపారు. నిత్యం రద్దీగా ఉండే మంజీర రోడ్డు నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేసి ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని, ఇప్పటికే నియోజకవర్గ పరిధిలోని ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను స్టాండింగ్ కమిటీలో చర్చించి నిధులు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు బలింగ్ యాదగిరి గౌడ్,డివిజన్ అధ్యక్షురాలు రేణుక,రమణమూర్తి,కనకమామిడి నరేందర్ గౌడ్,శేఖర్ ముదిరాజ్, రవి కుమార్,కరుణాకర్ గౌడ్,సంగారెడ్డి,పద్మ రావు, కనకారెడ్డి, కృష్ణ,శరత్,ప్రశాంత్, వినయ్, కార్తిక్ గౌడ్, ఆంజనేయులు,బంగారు బాబు, ఆంజనేయులు, సాయి యాదవ్, మల్లేష్,దయాకర్ రెడ్డి,వెంకట్రామిరెడ్డి,లక్ష్మణ్,నర్సింగ్,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# మెడికవర్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్‌లో క్యాన్సర్ సర్వైవర్స్ వేడుకలు




హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: క్యాన్సర్‌ను జయించిన వారి స్ఫూర్తిని, ధైర్యాన్ని సత్కరిస్తూ మెడికవర్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ జూన్ నెలను ' క్యాన్సర్ సర్వైవర్స్ మంత్' గా ఘనంగా నిర్వహించింది. "సెలబ్రేటింగ్ ది సూపర్ హీరోస్" అనే థీమ్‌తో జరిగిన ఈ కార్యక్రమంలో క్యాన్సర్ విజేతలు,వారి సంరక్షకులు, వైద్య నిపుణులు, మరియు ఆసుపత్రి సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ వేడుకకు ముఖ్య అతిథులుగా మితాలీ అగర్వాల్ (తెలంగాణ నేషనల్ ప్రైడ్, బ్యూటీ ఐకాన్ %–% మిసెస్ ఇండియా తెలంగాణ క్రౌన్ విజేత 2025)సుమంతి చూరుకంటి (క్యాన్సర్ ఫైటర్,గృహిణి) హాజరయ్యారు. వారి వ్యక్తిగత అనుభవాలను పంచుకుంటూ,క్యాన్సర్‌తో పోరాడి గెలిచిన ప్రతీ ఒక్కరికీ స్ఫూర్తినిచ్చే ప్రసంగాలు చేశారు.ఈ సందర్భంగా మెడికవర్ వైద్య నిపుణులు క్యాన్సర్ చికిత్సలో అత్యాధునిక విధానాలపై విలువైన సమాచారాన్ని అందించారు.డాక్టర్ ప్రవీణ్, క్యాన్సర్ చికిత్సలో ఎదురయ్యే సవాళ్లను వివరిస్తూ, రోగులకు సంపూర్ణ ల సమగ్ర చికిత్సా విధానం ఎంత ముఖ్యమో చెప్పారు. డాక్టర్ ప్రశాంత్, రేడియేషన్ ఆంకాలజిస్ట్,చిన్నపిల్ల ల కోసం సరికొత్త రేడియేషన్ పద్ధతుల పురోగతులను వివరించారు.ఈ పద్ధతులు చికిత్స సమయంలో మరియు తర్వాత వారి జీవన నాణ్యతను ఎలా మెరుగుపరుస్తాయో తెలిపారు.డాక్టర్ రవి చందర్, సర్జికల్ ఆంకాలజిస్ట్, రోబోటిక్ సర్జన్,మినిమల్ ఇన్వేసివ్, రోబోటిక్ సర్జరీల ప్రయోజనాలను వివరించారు. ఈ పద్ధతుల వల్ల మెరుగైన ఫలితాలు,త్వరితగతిన కోలుకునే అవకాశాలు ఎలా ఉంటాయో స్పష్టం చేశారు.ఈ కార్యక్రమం ద్వారా మెడికవర్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ క్యాన్సర్‌పై అవగాహనను పెంపొందించడం, ఆధునిక చికిత్సా విధానాలను ప్రజలకు తెలియజేయడం,క్యాన్సర్‌నుజయించడం సాధ్యమే" అనే సందేశాన్ని బలంగా చాటి చెప్పింది.

## అధికారుల నిర్లక్ష్యంతో దుర్గంధ వాసనలో లక్ష్మీ నగర్ వాసులు





మియాపూర్,మేజర్ న్యూస్ : మియాపూర్ డివిజన్ లక్ష్మీ నగర్ కాలనీలో డ్రైనేజ్ లైన్ మళ్లించకుండా చెరువు సుందరీకరణ పేరుతో కనీస ప్రత్యామ్నాయం లేకుండా డ్రైనేజీ నీళ్లను కాలనీలోకి వదిలేయడంతో కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి ఇంఛార్జి రవికుమార్ యాదవ్ అన్నారు. బీజేపీ నాయకులు ,కాలనీ వాసులతో కలిసి పర్యటించి సంబంధిత జిహెచ్ఎంసి ఉప కమిషనర్, ఇరిగేషన్, వాటర్ వర్క్స్ అధికారులతో మాట్లాడి ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేయగా వారు సానుకూలంగా స్పందిస్తూ వెంటనే పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో జోన్ కార్యాలయాన్ని ముట్టడించి అధికారులను నిలదీస్తామని ఈ సందర్భంగా రవి కుమార్ యాదవ్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు నరసింహ రాజు నియోజకవర్గ కన్వీనర్ రాఘవేంద్రరావు, సీనియర్ నాయకులు నాగుల గౌడ్, మాణిక్ రావు, గణేష్, జితేందర్, శ్రీనివాస్, శివరాజ్ ,శివ రెడ్డి,రాము,పాపయ్య, పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న సాహితి పద్మ ప్రియ కూచిపూడి అరంగేట్ర ప్రదర్శన





రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 17 : ప్రముఖ నాట్య గురువు జ్యోతి రెడ్డి శిష్యురాలు కూచిపూడి కళాకారిణి సాహితి పద్మ ప్రియ కూచిపూడి అరంగేట్ర ప్రదర్శన జ్యోతి కళాక్షేత్రం ఆధ్వర్యంలో రవీంద్రభారతి ఆడిటోరియంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథి ఐఆర్ఎస్ జనరల్ ఆఫ్ ఇన్‌కమ్ టాక్స్ (ఇన్వెస్టిగేషన్) డైరెక్టర్ ఆనంద్ రాజేశ్వర్ బైవార్ ఐఆర్ఎస్, ప్రొఫెసర్ కమిషనర్ ఆఫ్ ఇన్‌కమ్ టాక్స్ (సెంట్రల్) ఆర్వి రెడ్డి ఐఆర్ఎస్ ప్రొఫెసర్ డైరెక్టర్ ఆఫ్ ఇన్‌కమ్ టాక్స్ (ఇన్వెస్టిగేషన్)రాజ్ గోపాల్ శర్మ, మానస, బాబు తదితరులు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సాహితి పద్మ ప్రియ, జూబ్లీ హిల్స్ పబ్లిక్ స్కూల్‌లో 10వ తరగతి చదువుతూ .. చిన్నతనం నుంచే కూచిపూడి డ్యాన్స్ పై మక్కువతో 6 సంవత్సరాల వయసులోనే నృత్యాన్ని ప్రారంభించి అరంగేట్రం ప్రదర్శన ప్రదర్శించడం అభినందనీయమన్నారు. భవిష్యత్తులో మరిన్ని ప్రదర్శన ఇవ్వాలని ఆకాంక్షించారు. సభకు ముందు సాహితి పద్మ ప్రియ ప్రదర్శించిన పలు కూచిపూడి నృత్య ప్రదర్శనలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి.

# జర్నలిస్టు కుటుంబానికి టీడబ్ల్యూజేఎఫ్ నేతల పరామర్శ

## రూ.35 వేలు ఆర్థిక సహాయం అందజేత



హైదరాబాద్, మేజర్‌న్యూస్: అనారోగ్యంతో ఇటీవల మరణించిన సీనియర్ జర్నలిస్టు, గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ సభ్యుడు పెంటూకర్ శ్రీనివాస్ కుటుంబాన్ని సొసైటీ అధ్యక్షుడు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ఉపాధ్యక్షుడు బండి విజయ్ కుమార్‌లు మంగళవారం పరామర్శించారు. మల్కాజ్ గిరి లోని వారి ఇంటికి వెళ్లి శ్రీనివాస్ భార్య కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ కుటుంబాకి ఆర్థిక సహాయం కింద మామిడి సోమయ్యతో పాటు సొసైటీ ఉపాధ్యక్షుడు పిల్లి రాంచందర్, కార్యదర్శి బొల్లం శ్రీనివాస్, పలువురు సొసైటీ సభ్యులు 35 వేల రూపాయలను మామిడి సోమయ్య.. దివంగత శ్రీనివాస్ భార్య అర్పనకు అందజేశారు. దాదాపు పాతికేళ్ళుగా వివిధ పత్రికల్లో జర్నలిస్టుగా పని చేసిన శ్రీనివాస్ ఆర్థికంగా ఏ మాత్రం ఎదగక పోగా..పైగా ఒక పత్రిక నడిపేందుకు పెట్టుబడి కోసం, కుటుంబ పోషణ, పిల్లల చదువుల కోసం సొంతింటిని అమ్ముకోవడం బాధాకరమని మామిడి సోమయ్య అన్నారు. భార్య, ఉన్నత చదువులు చదువుకుంటున్న ఇద్దరు కూతుళ్ళుతో కలిసి పదహారేండ్లుగా కిరాయి ఇంట్లో ఉంటున్నారని తెలిపారు. జర్నలిజం వృత్తిని నమ్ముకుని ఏళ్ళతరబడి జర్నలిస్టుగా పనిచేస్తున్న శ్రీనివాస్ లాంటి అనేక మంది జర్నలిస్టులు సరైన వేతనాలు లేక ఆర్థికంగా అత్యంత దీనస్థితిలో ఉన్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇటు ప్రభుత్వం గానీ, అటు యాజమాన్యాలు గానీ జర్నలిస్టుల సంక్షేమ పట్ల ఎంత మాత్రం శ్రద్ధ తీసుకోవడం లేదని అన్నారు. చనిపోయిన జర్నలిస్టులకు రాష్ట్ర ప్రభుత్వం కొన్నేళ్ల నుంచి ఇస్తున్న లక్ష రూపాయల సహాయమే నేటికీ ఇస్తున్నారని, ఈ సహాయాన్ని కనీసం 10 లక్షలకు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు హెల్త్ కార్డులు జారీ చేసి ప్రైవేట్, కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఉచిత వైద్య సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు.

# అంగన్‌వాడి కేంద్రాల ద్వారా పిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారం అందాలి : కలెక్టర్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః జిల్లాలోని అంగన్‌వాడి కేంద్రాల్లో పిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న అంగన్‌వాడి కేంద్రాలు,సఖి కేంద్రాలు,శిశు విహార్‌పై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిలా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల పథకాలు గర్భిణీలు,బాలింతలు అలాగే అర్హులైన ప్రతి ఒక్కరికి అందాలని ఆమె సూచించారు. జిల్లాలోని చార్మినార్,గోల్కొండ,ఖైరతాబాద్,నాంపల్లి,సికింద్రాబాద్ ప్రాజెక్టులోని 37 సెక్టార్లలో నడుస్తున్న 970 అంగన్‌వాడి కేంద్రాల్లో బాలింతలు,వివిధ వయస్సుగల బాల,బాలికలు మొత్తం 1,55,869 మంది ఉన్నారని అట్టి వారికి మెరుగైన సేవలు అందాలన్నారు. సి.డి.పి.ఓ.లు, క్షేత్రస్థాయి పర్యటనలు నిరంతరం చేపట్టాలని, బేటి బచావో-బేటి పడావో కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని,జిల్లాలో అవగాహన సదస్సులు నిర్వహించాలని,ప్రధానంగా మురికివాడల్లో ఉన్నటువంటి పిల్లకలు అంగన్‌వాడి కేంద్రాలకు వచ్చేవిధంగా వారి తల్లిదండ్రులకు తగిన అవగాహన కల్పించాలని,టీచర్లకు పౌష్టికాహారం అందించుటలో శిక్షణలు ఇవ్వాలని ఆమె సూచించారు. అనాథ పిల్లలకు బర్త్ సర్టిఫికేట్‌తోపాటు ఆధార్ ,ఆరోగ్యశ్రీ కార్డులు అదించే తీరుపై వివరాలు అడిగితెలుసుకున్నారు. జిల్లాలో సఖి కేంద్రాలద్వారా వచ్చిన కేసులు,కౌన్సిలింగ్,నిర్వహణ తీరు,నష్ట పరిహారం చెల్లింపుల విధానంను అడిగితెలుసుకున్నారు. ఆపరేషన్ స్మైయిల్‌లో భాగంగా రక్షించి చైల్డ్ వేల్ఫేర్ కమిటీ ఆదేశాల మేరకు 106 మంది పిల్లలను వారి కుటుంబాలకు అప్పగించడం జరిగిందని, దత్తత ప్రక్రియను ప్రభుత్వ మార్గదర్శకాలకు లోబడి ఇప్పటివరకు 108 పిల్లలను దత్తత ఇవ్వడం జరిగిందని ఆమె తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి అక్కేశ్వర్‌రావు,సి.డి.పి.వో.లు,సఖి నిర్వాహకులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా.. ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి జన్మదినోత్సవం

## కేసీఆర్ ఆశీర్వాదం తీసుకున్న...ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి




మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకను మంగళవారం మల్కాజిగిరి నియోజకవర్గంలోని 9 డివిజన్ లలో బీఆర్ ఎస్ పార్టీ నాయకులు అట్టహాసంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే,గులాబీ బాస్, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను కలిసి ఆయన ఆశీర్వాదం తీసుకున్నారు.మల్కాజి గిరి సర్కిల్ పరిధిలోని వివిధ డివిజన్ లలో బీఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు ఆధ్వర్యంలో చౌరస్తాలలో కేక్ కటింగ్ చేశారు. విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ తదితర సేవా కార్యక్రమాలను చేపట్టి తమ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిపై తమ అభిమానాన్ని చాటుకున్నారు.గౌతంనగర్ డివిజన్ లో కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్ ఆధ్వర్యంలో, మౌలాలిలో గ్రేటర్ మాజీ కార్యదర్శి అమీనుద్దీన్ ఆధ్వర్యంలో, మల్కాజిగిరి చౌరస్తాలో మాజీ కార్పొరేటర్ ఎన్. జగదీష్ గౌడ్ ఆధ్వర్యంలో, వినాయక్ నగర్, ఈస్ట్ ఆనంద్ బాగ్, నేరేడ్ మెట్ లలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డికి..హ్యాపీ బర్త్ డే అన్న అంటూ గ్రీటింగ్స్ తెలిపారు. ఈ సంద ర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడు తూ... ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మల్కాజిగిరి నియోజకవర్గం అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు.అంతే గాకుండా తన తల్లి అరుంధతి పేరిట ఆసు పత్రి నిర్మించి తద్వారా పేదలకు విశిష్ట సేవలు అందజేస్తున్నారని కొనియాడారు. గతంలో మల్కాజిగిరిలో ఎన్నడూ లేని విధంగా రైల్వే ప్రాజెక్టులు నిర్మించి శాశ్వతంగా సమస్యలను పరిష్కరిం చేందుకు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ప్రణాళికబద్ధంగా ముందుకు వెళుతు న్నారని తెలిపారు. మల్కాజిగిరి నియోజ కవర్గం అభివృద్ధికి ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి చేస్తున్న కృషికి రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికలలో అన్ని డివిజన్ లలో బీఆర్ఎస్ అభ్యర్థులు విజయఢంకా మ్రోగించడం ఖాయమని బీఆర్ఎస్ నాయకులు, కార్పొరే టర్లు,మాజీ కార్పొరేటర్లు ధీమా వ్యక్తం చేశారు. మా ఎమ్మెల్యే నిండునూరేళ్ళు ఆరోగ్యంగా ఉండాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నందికంటి శ్రీధర్, బద్దం పరుశురా ంరెడ్డి, మోనార్ భాగ్యనంద రావు, వీరేశంయాదవ్, జేఏసీ వెంకన్న, సైదులు, ఖలీల్, మేకలరాము యాదవ్, దుంబాల సత్తయ్య, మహ మ్మద్ ఉస్మాన్, హబీబుద్దీన్, ఎస్.కె.బాబా, ఆదినా రాయణ ముదిరాజ్, వంశీముదిరాజ్, సంతో ష్ గుప్తా, బాలస్వామి,రాందాసు రాజు ముది రాజ్, రాజశేఖర్, జానకిరాం, ప్రవీణ్ గౌడ్, మదన్ మూర్తి, జానకీ రాంసాగర్,నర్సింగ్ రావు, శ్రీనివాస్ గౌడ్,చిన్నయాదవ్, శ్రీనివాస్, గణేష్,సుధాకర్,చిం తలకృష్ణ, షాహిన్ తదితరులు పాల్గొన్నారు.



# గౌతమ్ మోడల్ స్కూల్, లాల్ బజార్, తిరుమలగిరి బ్రాంచ్ నూతన విద్యా సంవత్సరం ప్రారంభం




హైదరాబాద్, మేజర్‌న్యూస్: నూతన విద్యా సంవత్సరం వేసవి సెలవుల తర్వాత రాష్ట్రవ్యాప్తంగా సోమవారం పాఠశాలలు తీర్చుకోనున్నాయి. గౌతమ్ మోడల్ స్కూల్, తిరుమలగిరిలో అడ్మిషన్లు ప్రారంభం. ఈ పాఠశాలలో నర్సరీ నుంచి పదో తరగతి వరకు 2025-26 విద్యా సంవత్సరానికి ప్రవేశాలు కల్పిస్తూ దర ఖాస్తులు ఆహ్వానిస్తుంది. గౌతమ్ మోడల్ స్కూల్ అనేక బ్రాంచ్‌లతో కొన్ని సంవత్స రాలుగా ఎంతో నూతన ప్రణాళికలతో విద్యార్థులను తీర్చిదిద్దుతూ తల్లిదండ్రుల నమ్మకాన్ని పొందుతుంది. ఈ పాఠశాలలో చదివే పిల్లలు విద్య నైపుణ్యా లు మెరుగుపరుచుకోవడమే కాకుండా ఇతర సహ పాఠ్య కార్యకలాపాలలో కూడా స్కూల్ ప్రత్యేక శ్రద్ధ వహిస్తుంది అని పాఠశాల ప్రిన్సిపాల్ కల్పన తెలిపారు. ఇందులో అత్యాధునిక సదుపాయలతో పాటు తరగతి గదులు, కంప్యూటీ కరించిన ప్రయోగశాలలు, అనేక పుస్తకాలతో కూడిన గ్రంథాలయం ఉంది. శారీరక విద్య అనేది గౌతమ్ మోడల్ స్కూల్‌లో ఒక భాగం అని తెలిపారు. 24/7 నిఘా ఆధారిత రవాణా గౌతం మోడల్ స్కూల్ విద్యార్థులకు పూర్తి భద్రత కల్పిస్తుంది తమ పిల్ల లు సురక్షితమైన వాతావరణంలో సురక్షితంగా ఉన్నారని నమ్మకంతో తల్లిదండ్రులకు భరోసా ఇచ్చేందుకు అన్ని జాగ్రత్తలు తీసుకుంటుంది. ఈ విద్యా సంవత్సరం ప్రారంభమైనవి.

# సనాతన సంప్రదాయాలు, సంస్కృతిని నేటి తరానికి అందించాలి

## సీనియర్ జర్నలిస్టు కట్టెల నర్సింగ్ రావు పటేల్



నల్లకుంట, మేజర్ న్యూస్: సనాతన సంప్రదాయాలు, సంస్కృతిని నేటి తరానికి అందించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిదని సీనియర్ జర్నలిస్ట్ కట్టెల నర్సింగ్ రావు పటేల్ పేర్కొన్నారు. నల్లకుంట లోని శంకర మఠం ప్రాంగణంలో శ్రీ ఆది శంకరాచార్యుల జీవిత చరిత్రపరివ్రాజకాచార్య-ఆది శంకరగేయ నాటక ప్రదర్శన కన్నుల పండువగా జరిగింది. కార్యక్రమం అనంతరం సీనియర్ జర్నలిస్టుల కట్టెల నర్సింగ్ రావు పటేల్ మాట్లాడుతూ భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలను నేటి తరానికి అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.శంకరమఠం ధర్మాధికారి చింతలపాటి శ్రీనివాసమూర్తి కళాకారులకు ప్రసాదం, కానుకలు అందజేశారు.ఈ కార్యక్రమంలో పలువురు సంగీత, సాహిత్య ప్రియులు, నగర ప్రముఖులు పాల్గొన్నారు

సూర్య

విలేకరులు కావలెను

కావలసిన సెంటర్లు

ఎల్.బి. నగర్ జోన్ ఇన్‌ఛార్జ్,

సరూర్‌నగర్ మునిసిపాలిటీ రిపోర్టర్లు

ఆసక్తిగల అభ్యర్థులు

సిటీ ఇన్‌ఛార్జ్: నాగభూషణం, హెచ్.ఆర్.

9494662279

నంబర్‌ను సంప్రదించగలరు.

సూర్య కార్యాలయం

Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

# మహిళల్లో పెరుగుతున్న మూత్రసమస్యలు



▶▶ అవగాహన లేమితో దీనిపై మాట్లాడని మహిళలు ▶▶ 35 ఏళ్లు దాటినవారిలో కనపడుతున్న సమస్య ▶▶ తగిన చికిత్సతో పరిష్కారం సాధ్యమే ▶▶ ఏఐఎన్‌యూ యూరాలజిస్ట్ డాక్టర్ సారికా పాండ్యా

హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: మన దేశంలో మహిళల ఆరోగ్యం గురించి.. అందు లోనూ మూత్ర సంబంధిత సమస్యల గురించి దాదాపుగా ఎవరూ మాట్లాడరు. దేశ వ్యాప్తంగా వేలాది మంది మహిళలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య స్ట్రెస్ యూరినరీ ఇన్‌కాంటినెన్స్ (ఎస్‌యూఐ). అంటే పొట్ట భాగంపై ఒత్తిడి పడినప్పుడు మూత్రాన్ని ఆపుకోలేకపోవడం. తుమ్మినప్పుడు, దగ్గినప్పుడు, నవ్వినప్పుడు, బరువులు ఎత్తినప్పుడు వీరికి అప్రయత్నంగానే మూత్రవిసర్జన అయిపోతుంది. కానీ చాలా తక్కువమంది మాత్రమే ఈ విషయంలో వైద్యుల ను సంప్రదిస్తారు. కరీంనగర్ జిల్లాలో 35 ఏళ్లు దాటిన 552 మంది మహిళలను పరీక్షించగా వారిలో 10% మందికి మూత్ర సమస్యలు ఉన్నాయి. ఇందులో 57% మంది తమకు పొట్టపై ఒత్తిడి వస్తే మూత్రం ఆగట్లేదని చెప్పారు. అంటే, ఈ ప్రాంతంలో ఎస్‌యూఐ సమస్య తీవ్రంగా ఉందని తెలుస్తోంది. ఈ సమస్య, దాని పరిష్కార మార్గాల గురించి విస్తృతంగా చర్చించుకోవాల్సిన అవసరం ఉందని హైదరాబాద్‌లోని ఏషియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ నెఫ్రాలజీ అండ్ యూరాలజీ (ఏఐఎన్‌యూ)కు చెందిన కన్సల్టెంట్ యూరాలజిస్ట్ డాక్టర్ సారికా పాండ్యా తెలిపారు. జూన్ 16 నుంచి 22వ తేదీ వరకు ప్రపంచవ్యాప్తం గా ఇన్‌కాంటినెన్స్ వీక్ జరుపుకొంటున్న సందర్భం గా ఈ విషయం గురించి ఆమె పలు విషయాలు తెలిపారు.

సమస్య సాధారణమే.. పట్టించుకోరు

35 ఏళ్లు దాటిన ప్రతి ముగ్గురిలో ఒకరికి ఎస్‌యూఐ సమస్య ఉంటుందని ప్రపంచవ్యాప్త పరిశోధనలు చెబుతున్నాయి. తెలంగాణతో పాటు మన దేశంలోని ఇతర ప్రాంతాల్లో అవగాహనరాహిత్యం,పదిమందీ లో.. బెరుకు కారణంగా చాలామంది మహిళలు ఈ లక్షణాలను దాచిపెడతారు. ఫలితంగా వాళ్లు ఇబ్బంది పడుతూ ఒంటరిగా మిగిలిపోతారు.

ప్రధాన సమస్యలు: కటిసంబంధ కండరాలు బలహీనపడడం వల్ల ఈ సమస్య వస్తుంది. అందుకు కారణాలు

లిఎక్కువసార్లు గర్భం దాల్చి పిల్లలను కనడం

లి మెనోపాజ్,లిఊబకాయం,లి పెల్విక్ శస్త్రచికిత్సలు

లిదీర్ఘకాలంగా వదలని దగ్గు,దీర్ఘకాలంగా మలబద్ధకం,

ఎస్‌యూఐ ఉన్న మహిళలు నీళ్లు తాగరు, నలుగురితో కలవరు, చివరకు నడవడం లాంటి వ్యాయామాలు కూడా మానేస్తారు. దాంతో వారి శారీరక, మానసిక ఆరోగ్యం దెబ్బతింటుంది. తెలంగాణలో ముఖ్యంగా పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో మహిళల మూత్రసంబంధ ఆరోగ్యంపై అవగాహన చాలా తక్కువ. ఇది వయసుతోపాటే వచ్చే సమస్య అని సరిపెట్టుకుని చాలామంది ఎస్‌యూఐ గురించి మాట్లాడరు. దానికితోడు చిన్న పట్టణాల్లో యూరాలజీ సేవలు అంతగా లేకపోవడంతో అసలు చూపించుకోరు. త్వరగా గుర్తించి తగిన చికిత్స చేస్తే ఈ సమస్య తగ్గి, జీవన నాణ్యత చాలా మెరుగుపడుతుంది. అయితే హైదరాబాద్ లాంటి నగరాల్లో అత్యాధుని క యూరాలజీ సేవలు అందుతున్నాయి. ఏఐఎన్‌యూ లాంటి చోట్ల మహిళల కోసం ప్రత్యేక సేవలు కూడా అందిస్తున్నారు.

వ్యాధి నిర్ధారణ, చికిత్స: ఈ వ్యాధి నిర్ధారించడానికి వైద్యపరమైన చరిత్ర, భౌతిక పరీక్షలు, కొన్నిసార్లు యూరోడైనమిక్ స్టడీస్ లాంటి ప్రత్యేక పరీక్షలు చేయాలి. ఎస్‌యూఐ ఏ దశలో ఉన్నా తగిన చికిత్సతో నయం చేయొచ్చు. ముందుగా బరువు తగ్గించడం, ద్రవాల నిర్వహణ, బ్లాడర్‌కు ఇబ్బంది కలిగించే పదార్థాలు తినకపోవడం, కొన్నిరకాల వ్యాయామాల ద్వారా కటి కండరాలను బలోపేతం చేయడం, ప్రత్యేకంగా యూరోగైనకాలజీ సంబంధిత ఫిజియోథెరపీ, కొన్ని కేసుల్లో మందులు వాడడం, ఇవన్నీ ఫలితమివ్వని తీవ్రమైన కేసుల్లో అయితే శస్త్రచికిత్సలు కూడా ఉన్నాయి. స్లింగ్ సర్జరీతో దీర్ఘకాలం పాటు ఉపశమనం లభిస్తుంది. దీనివల్ల మహిళలు మళ్లీ సాధారణ జీవనం గడపొచ్చు.

నిశ్శబ్దాన్ని ఛేదించాలి: మూత్ర సంబంధిత సమస్యలు కూడా ఇతర అనారోగ్యాల లాంటివే నని గుర్తించి,వాటి గురించి మాట్లాడేలా మహిళల ను ప్రోత్సహించాలి. సిగ్గుతోనో, భయంతోనో ఈ లక్షణాలు చెప్పకపోతే అవి ఎక్కువ అవుతాయి. ముఖ్యంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఉండే వైద్యులు, గైనకాలజిస్టులు ఈ లక్షణాలను గుర్తించడంలో కీలకపాత్ర పోషించాలి. వారు అవసరాన్ని బట్టి యూరాలజిస్టు వద్దకు పంపాలి.

ఎందుకు మాట్లాడరంటే.. చిన్నవయసు నుంచే అమ్మాయిలకు మన శరీరంలోని విషయాల గురించి మాట్లాడకూడదని నేర్పిస్తారు. అందుకే ఇలా దగ్గినప్పుడో.. తుమ్మినప్పుడో లేదా బాగా నవ్వినప్పుడో మూత్రం లీకవుతున్న విషయం గురించి ఎవరికీ చెప్పుకోలేరు. కొన్నిసార్లు సిగ్గు, భయం వారిని ఆపుతాయి. ఇది సామాజికంగా ఇబ్బంది పెట్టే సమస్య కావడంతో చివరకు కుటుంబసభ్యులు, జీవిత భాగస్వాములతో కూడా చర్చించరు. ఇలా మాట్లాడకపోవడం వల్ల చికిత్స వరకు వచ్చే అవకాశాలే తగ్గిపోతున్నాయి. ఈ లక్షణాలను ఎవరికి వారే గుర్తించగలరు. అవి ప్రారంభమైనప్పుడే వైద్యులను సంప్రదిస్తే సాధారణ పరిష్కారాలతోనే సరిపోతుంది. కొంతమంది గుర్తించినా శస్త్రచికిత్స అవసరం అవుతుందన్న భయంతో ఆగిపోతారు.

ఎస్‌యూఐ లక్షణాలు.. యూటీఐ లక్షణాలు ఒకటేనని పొరబాటు: చాలామంది మహిళలు ఎస్‌యూఐ లక్షణాలను యూటీఐ లేదా వయసు వల్ల వచ్చే ఇతర లక్షణాలలో ఒకటిగా పొరబడతారు. ఇందుకోసం నిపుణులైన వైద్యులు పూర్తిస్థాయిలో పరీక్షలు చేస్తే అది ఎస్‌యూఐ అవునా కాదా అన్న విషయం తెలుస్తుంది. లీకేజి ఏ సమయంలో వస్తోంది, ఏ పని చేసినప్పుడు వస్తోందన్న విషయాలను బట్టి వైద్యులు సరిగా చెప్పగలరు. దగ్గుతో కూడిన స్ట్రెస్ పరీక్షలు, లేదా బ్లాడర్ అల్ట్రాసౌండ్ స్కానింగ్‌తో కూడా ఎస్‌యూఐని నిర్ధారించవచ్చు.

బీమా సదుపాయం : ఎస్‌యూఐ చికిత్సలు, ముఖ్యంగా శస్త్రచికిత్సలకు బీమా సదుపాయం ఉంది. వైద్యపరంగా అది తప్పనిసరని నిర్ధారించినప్పుడు వైద్యబీమాతో చేయించుకోవచ్చు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైద్యబీమాల్లోనూ ఇది కవర్ అవుతుంది.

మానసిక సమస్యలకూ కారణం: ఎస్‌యూఐ ఉన్నవారికి ఆందోళన,కుంగుబాటు ఎక్కువవు తాయి. దానివల్ల జీవన నాణ్యత దెబ్బతిని, క్రమం గా మానసిక సమస్యలకూ ఇది కారణం అవుతుం ది .నలుగురిలో కలవలేకపోవ డం, పెళ్లిళ్ల లాంటి కార్యక్రమాలకు వెళ్లలేకపోవడం, చివరకు లైంగిక కార్యకలాపాల్లో పాల్గొనలేకపోవడం లాంటి సమస్యలు ఉంటాయి. దీంతో కుటుంబ సంబంధాలు కూడా దెబ్బతినే ప్రమాదం ఉంటుంది. చాలామంది దీనివల్ల పనులు మానేసుకుంటున్నారు. కొంతమంది బరువు పడితే మూత్రవిసర్జన అవుతుందన్న భయంతో లైంగిక జీవనానికి దూరమవుతున్నారు. ఇది ఒక్కోసారి విడాకులకూ దారితీస్తోంది.

పురుషులూ గమనించాలి: ఇంట్లో మహిళలకు.. వారు తల్లి, భార్య, అక్కచెల్లి ఎవరైనా కావచ్చు.. వాళ్లకు ఇలాంటి సమస్య ఉందేమోనన్న విషయాన్ని ఇంట్లో మగవాళ్లు గుర్తించాలి. వాళ్లతో చర్చించాలి. వారికి అవసరమైన తోడ్పాటు అందించాలి. స్వయంగా వైద్యుల వద్దకు తీసుకెళ్లాలి. ఇది కూడా శరీరంలో వచ్చే ఒక రకమైన అనారోగ్యమేనని గుర్తించి దానికి సరైన సమయంలో చికిత్స చేయించాలి. అప్పుడే వారి జీవన నాణ్యత మెరుగుపడుతుంది. అలాగే 35 ఏళు దాటిన మహిళలు సాధారణ వైద్య పరీక్షలకు వెళ్లినప్పుడు వైద్యులు కూడా ఈ లక్షణాలు ఉన్నాయేమో ప్రశ్నించి తెలుసుకోవాలి.

## దేశ వ్యాప్తంగా 178 కేసుల్లో నిందతులైన 37 మంది నిందితులను అరెస్టు చేసిన నగర సైబర్ క్రైమ్ పోలీసులు

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః దేశంలోని తెలంగాణ,ఆంధ్ర,కర్ణాటక,ఢిల్లీ,మహరాష్ట్ర,కేరళ,ఛత్తీ సఘడ్,మణిపూర్,హర్యానా,ఒడిశా, తమిళనాడు, బీహర్,రాజస్థాన్, పాండిచ్చేరి, ఉత్తర్‌ఖండ్,జార్ఖండ్, ఉత్తర్‌ప్రదేశ్, మణిపూర్,వెస్ట్ బెంగాల్,మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో సైబర్ నేరాలకు పాల్పడి తప్పించుకుని తిరుగుతున్న ఘరానా మోసగాళ్ళను నగర సైబర్ క్రైమ్ పోలీసులు ఎంతో చాకచక్యంతో వ్యవహరించి,ఏకంగా 37 మంది మోసగాళ్లను అరెస్టు చేసి,వారివద్దనుంచి 14,54,57,129లను వసూలుచేసి,బాధితులకు రీఫండ్‌ను చెల్లించడం జరిగిందని నగర సైబర్ క్రైమ్ డిఫ్యూటీ కమీషనర్ తెలిపారు. పలువురు బాధితులకు ఈ మోసగాళ్ళు ప్రైవేట్ వెల్త్ మేనేజ్‌మెంట్‌లో డబ్బులు జమచేస్తే అధికంగా డబ్బులు సంపాదించవచ్చుంటూ వాట్సప్ యాప్ గ్రూప్‌లో తగిన ప్రకటనచూసి ఏంతో మంది బాధితులు ఈయాప్‌లో చేరి,విచ్చలవిడిగా డబ్బులు జమాచేసి,చివరికి నిండా వె ా స పో వ డ ం తో, పలువురు బాధితులు నగర సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయిం చారు. దీంతో నగర సైబర్ క్రైమ్ పోలీసులు రంగంలోకి దిగి సైబర్ మోసగాళ్ళ భరతంపట్టి, దేశ వ్యాప్తంగా ఏకంగా 37 మంది మోసగాళ్లను అరెస్టు చేసి,వారివద్దనుంచి కొంతమేరకు డబ్బులు రికవరీచేసి,బాధితులకు రీఫండ్‌ను అందజేయడంతో, బాధితులు ప్రత్యేకంగా నగర సైబర్ క్రైమ్ పోలీసులకు ధన్యవాదాలు తెలియజేశారు.



ABOVE ACCUSED PHOTOS RELATED TO PRESS NOTE OF DCP CYBER CRIME HYD

## ఉస్మానియా ఆసుపత్రిని సందర్శించిన గోషామహల్ ఎమ్మెల్యే టి. రాజాసింగ్



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్ః ఉస్మానియా ఆసుపత్రిని గోషామహల్ ఏమ్మెల్యే టి. రాజాసింగ్ మంగళవారం ఆకస్మికంగా సందర్శించి, ఆసుపత్రిలోని పలు వార్డుల్లోకి వెళ్ళి నేరుగా రోగులనుకల్సి ఆసుపత్రిలో డాక్టర్లనుంచి లభించే వైద్య సేవల గురించి అడిగితెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏమ్మెల్యే టి. రాజాసింగ్ ప్రత్యేకంగా వార్డులను,ఫార్మసీ కేంద్రాలనుకూడ సందర్శించారు. అనంతరం రాజాసింగ్ మాట్లాడుతూ ఉస్మానియా ఆసుపత్రిలో వైద్యాధికారులు,రోగులపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని,ఇక్కడి ఆసుపత్రిని గోషామహల్ పోలీస్ గ్రౌండ్‌లో కొత్త ఆసుపత్రిని కడతామని చెబుతున్నారని,ఈ ఆసుపత్రి కట్టాలంటే మరో నాలుగు ఏళ్లు పడుతుందని,ప్రస్తుతం సుదూర ప్రాంతాలనుంచి వైద్యంకోసం వచ్చే రోగులకు ఉస్మానియాలో సరియైన వసతి సౌకర్యాలుగాని, సరియైన మందులుగాని, వైద్య సేవలుగాని లభించలేని పరిస్థితి నెలకుందన్నారు. మార్చ్యూరీ ప్రాంగణంలో వీపరీతమైన దుర్వాసన వ్యాపించడంతో, రోగుల సహాయకులు తీవ్ర భయాందోళనకు గురిఅవుతు న్నారని,ఉస్మానియా ఆసుపత్రికి వైద్యంకోసం వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేదిశగా డాక్టర్లు,సిబ్బంది తమవంతు కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి ఆర్.ఎం.ఓ. మహ్మద్ రఫీ,డాక్టర్లు,బి.జె.పి. నేతలు తదితరులు పాల్గొన్నారు.

## 19న పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగకు సన్మానం



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఇటీవలే పద్మశ్రీ అవార్డు గ్రహీత ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృ్ఎష్ణ మాదిగ సన్మాన సభకు ప్రజలు భారీగా తరలి రావా లని ఎమ్మెస్పీ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు కేశాపగా రాంచందర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు పంగ ప్రణయ్ మాదిగ కోరారు. మంగళవారం మల్కాజిగిరి జిల్లా కేంద్రంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి (వీహెచ్పీఎస్) మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు వినయ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ..వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఈ నెల 19 న హైదరాబాద్ లోని నాగోల్ శుభం కన్వెన్షన్ హాల్ లో పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృ్ఎష్ణమాదిగకు ఘనంగా సన్మానం చేయబో తున్నామని తెలిపారు. వికలాంగుల సమస్య లపై రాజీలేని పోరాటం చేసిన నేత మంద కృ్ఎష్ణ మాదిగ అని కొనియాడారు. ఇందుకు వికలాంగుల సమాజం కృ్ఎతజ్ఞతగా మంద కృ్ఎష్ణ మాదిగకు ఆత్మీయ సన్మాన సభ ఏర్పా టు చేసిందన్నారు. ఈ సభకు యావత్ వికలాంగుల సమాజం పాల్గొని విజయవం తం చేయాలని వారు పిలువునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్య క్షుడు బత్తిని శివ మాదిగ, ఎర్రోళ్ల నర్సింగ్ మాదిగ, వీహెచ్ పీఎస్ నాయకులు పయ్యా వుల రాములుయాదవ్, గణేష్,అజ్రత్ రెడ్డి, మీరలా సుశీల, కేబీ జయహారి తదితరులు పాల్గొన్నారు

# ప్రజా సమస్యల పరిష్కారానికే మొదటి ప్రాధాన్యత - తలసాని శ్రీనివాస్ యాదవ్

## పద్మారావు నగర్‌లో 96 లక్షల రూపాయల విలువైన అభివృద్ధి పనులు ప్రారంభం





హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో ; ప్రజా సమస్యల పరిష్కారానికే మొదటి ప్రాధాన్యత ఇస్తానని మాజీమంత్రి, సనత్ నగర్ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మంగళవారం పద్మారావు నగర్ లో పర్యటించి 96 లక్షల రూపాయల విలువైన అభివృాఎద్ధి పనులను ప్రారంభించారు. ముందుగా హమాలీబస్తీ లో బాబు జగ్జీవన్ రామ్, అంబేద్కర్ విగ్రహాల వద్ద పూలు సమర్పించి నివాళులు అర్పించారు. అనంతరం 9 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు.తమ బస్తీలోని టాయిలెట్స్ శిథిలావస్థలో ఉన్నాయని, నూతన టాయిలెట్స్ నిర్మించాలని స్థానిక ప్రజలు ఎమ్మెల్యే ను కోరారు. స్పందించిన ఎమ్మెల్యే నూతన టాయిలెట్స్ నిర్మాణం చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం సాయిబాబా టెంపుల్ లైన్ లో 55 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించారు. తమ ప్రాంతంలో డ్రైనేజీ ఓవర్ ఫ్లో అవుతుందని, సమస్యను పరిష్కరించాలని స్థానికులు ఎమ్మెల్యే ను కోరారు. క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా బాపూజీ నగర్ స్మశాన వాటిక లో 32 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న టాయిలెట్స్ నిర్మాణం, సీసీ ఫ్లోరింగ్, గదుల నిర్మాణం వంటి పలు అభివృాఎద్ధి పనులకు శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ తాను నిరంతరం ప్రజల మధ్యనే ఉంటానని, తన దృాఎష్టికి తీసుకొచ్చిన సమస్యలను పరిష్కరించే విధంగా కృాఎషి చేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కుర్మ హేమలత, డిసి డాకు నాయక్, ఈ సుబ్రహ్మణ్యం, వాటర్ వర్క్స్ జిఎం వినోద్, పద్మారావు నగర్ ఆర్ఎస్ పార్టీ ఇంచార్జి గుర్రం పవన్ కుమార్ గౌడ్, బన్సీలాల్ పేట అధ్యక్షుడు వెంకటేషన్ రాజు, నాయకులు లక్ష్మీపతి, ప్రేమ్ కుమార్, అంబులెన్స్ సురేష్, మహేందర్ గౌడ్, కుమార్ యాదవ్, బాబూరావు, శైలేందర్, హరిచారి, వుష్యంత్ రెడ్డి, అశోక్ చారి, గజ్జెల శ్రీనివాస్, అనిత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బల్కంపేట శ్రీ ఎల్లమ్మ కళ్యాణోత్సవం-రథోత్సవంను ప్రశాంతంగా జరిగేలా పటిష్టమైన చర్యలు -శైలజా రామయ్యర్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః జూలై.,1వ తేదిన బల్కంపేటలోని శ్రీ ఎల్లమ్మ దేవస్థానంలో జరుగనున్న కళ్యాణోత్సవం,జూలై,2న రథోత్సవం ఉత్సవాలను ప్రశాంతంగా జరిగేలా వివిధ శాఖల అధికారులు పకడ్బందిగా తగిన చర్యలు చేపట్టాలని రాష్ట్ర దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్ అధికారులను ఆదేశించారు. జూలై,1న కళ్యాణోత్సవం,జూలై,2న రథోత్సవంను ప్రముఖ పుణ్య క్షేత్రమైన బల్కంపేట శ్రీ ఎల్లమ్మ పోచమ్మ దేవస్థానంలో జరుగనున్న సందర్బంగా సోమవారం సమన్వయ సమీక్షా సమావేశం నిర్వహించారు. శ్రీ ఎల్లమ్మ,పోచమ్మ దేవస్థానంలో పోలీస్,రెవెన్యూ, విద్యుత్,ఆర్.అండ్ బి.,దేవాదాయ,వైద్య,మున్సిపల్,అగ్నిమాపకక శాఖ అధికారులతో ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్బంగా దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్ మాట్లాడుతూ బోనాల సందర్బంగా భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని ఆమె ఆదేశించారు. ఏలాంటి అవాంఛనీయమైన సంఘటనలు,తోపులాటలు జరుగకుండా పోలీసులు నిరంతరం పర్యవేక్షించాలని, ఆర్.అండ్ బి శాఖ భక్తులకు ఇబ్బందులు లేకుండా బారికేడ్లనుఏర్పాటుచేసి,భక్తులకు అసౌకర్యం కలుగుకుండా టాయిలెట్స్‌ను ఏర్పాటు చేయాలని,అగ్నిమాపక శాఖ అధికారులు ఫైర్ ఇంజన్లు,వైద్య ఆరోగ్య శాఖ అంబులెన్సులను సిద్ధంగా ఉంచాలని,విద్యుత్ సరఫరా చేయాలని ఆమె చెప్పారు. సి.సి. కెమెరాలద్వారా పరిస్థితిని పర్యవేక్షించాలని,బల్దియా అధికారులు దేవస్థానం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని,రెవెన్యూ శాఖ ఏర్పాట్లను పర్యవేక్షించాలని, బోనాలు ప్రశాంతంగా జరిగేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలన్నారు. భక్తుల రద్దీకి తగిన ఏర్పాట్లు ,ట్రాఫిక్ నియంత్రణఌ, శానిటేషన్, నిరంతరం విద్యుత్, తాగునీటి సరఫరా,అత్యవసర వైద్య సేవలు,క్యూ లైన్‌ల నిర్వహణ,ఆలయ పరిసరాల శుభ్రత,నపాస్‌లతోకూడిన వివిఐపి ప్రాంతం ఏర్పాటు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించబడిన్నారు. ప్రతి శాఖకు బాధ్యతలు అప్పగించ బడినాయని,గత ఏడాది ఏదురైన లోపాలు పునరావృతం కాకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. శ్రీ ఏల్లమ్మ అమ్మవారి కళ్యాణోత్సవాలు ఈ ఏడాది జూన్ 30వ తేది సాయంత్రం 5.00 గంటలకు ఏదుర్కొళ్ళతో ప్రారంభ కార్యక్రమంలో ప్రారంభం అవుతుందని, జూలై,1వ తేదిన ఉదయం 9.00 గంటలకు శ్రీ అమ్మవారి కళ్యాణంను ఘనంగా నిర్వహించబడుతుందని ఆమె తెలిపారు. ప్రతి సంవత్సరం లక్షలాది మంది భక్తులు తెలంగాణతోపాటు ఆంధ్రప్రదేశ్, మహరాష్ట్ర,కర్ణాటక రాష్ట్రాలనుంచి విచ్చేస్తుంటారి,ఈ సంవత్సరంకూడా అదే స్థాయిలో భక్తుల రాకపోకలు ఉండే అవకాశం ఉన్నందున,సంబంధిత శాఖల అధికారులు సమయానికి ఏర్పాట్లు పూర్తి చేయాలని,ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా కార్యక్రమాలకు విజయవంతంగా నిర్వహించేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. ఈ సమావేశంలో హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి, దేవాదాయ శాఖ కమీషనర్ వెంకట్రావు, అదనపు పోలీస్ కమీషనర్ విక్రమ్ సింగ్ మాన్,అదనపు కలెక్టర్ ముకుందరెడ్డి, ప్రాంతీయ సంయుక్త కమీషనర్ రామకృష్ణరావు,ఆలయ ఈ.వో. మహేందర్‌గౌడ్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. వెంకటి,జలమండలి,వైద్య ఆరోగ్య,విద్యుత్ పంపిణీ సంస్థ, బల్దియా,ఆర్టీసి,ఫైర్,సాంస్కృతిక,సమాచార శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# యువ ప్రతిభను గౌరవించిన "పర్ణశాల యువత ప్రోత్సాహక అవార్డులు 2025"

## అవార్డులు యువతకు కొత్త ఆశ, దిశలు అందిస్తాయి : డా. గురువా రెడ్డి

హైదరాబాద్, మేజర్‌న్యూస్: పర్ణశాల సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ ధీరజ్ అచ్యుతుని ఆధ్వర్యంలో పర్ణశాల యువత ప్రోత్సాహ అవార్డులు 2025 హైదరాబాదులోని బిర్లా ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం యువ ప్రతిభను గుర్తించి వారిని ప్రోత్సహించడమే లక్ష్యంగా రూపొందించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డా. గురవా రెడ్డి, కలగ కృష్ణమోహన్, వివేక్ వర్మ, కలా కృష్ణ ముఖ్య అతిథులుగా హాజరై యువ ప్రతిభను గౌరవించడం గొప్ప అడుగు అని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా డాక్టర్ ధీరజ్ అచ్యుతుని మాట్లాడుతూ మన యువతే దేశ భవిష్యత్తు. వారి ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాలనే ఉద్దేశంతో పర్ణశాల యువత ప్రోత్సాహ అవార్డులను ప్రారంభించాం. ఇది వారి ప్రగతికి ఒక చిన్న చుక్కగా నిలుస్తుందని నమ్ముతున్నాం. డా. గురవా రెడ్డి మాట్లాడుతూ డా. ధీరజ్ అచ్యుతుని వంటి వారు దేశంలోని యువతను గుర్తించి గౌరవించడం నిజంగా ప్రశంసనీయమైన పని. ఈ తరహా అవార్డులు యువతకు కొత్త ఆశ, దిశలు అందిస్తాయని ప్రశంసలు కురిపించారు. ఈ కార్యక్రమంలో పర్ణశాల సంస్థ తన కొత్త ఈ-కామర్స్ వెబ్‌సైట్‌ను ప్రారంభించింది. సంప్రదాయబద్ధమైన, ప్రకృతి సిద్ధమైన, నాణ్యమైన మసాలాలను ప్రజలకు ఆన్‌లైన్ ద్వారా అందించడమే లక్ష్యంగా ఈ బ్రాండ్ వెబ్‌సైట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రియాంక భార్దే నృత్య బృందం ప్రదర్శించిన సంప్రదాయ నృత్యం కలగ కృష్ణమోహన్



ఆధ్వర్యంలో బాలానందం చిన్నారుల గణ కచేరి కార్యక్రమానికి ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. కడలి సత్యనారాయణ సాహిత్యంలో ప్రతిభ, ప్రియాంక భార్దే నృత్య కళలో ప్రతిభ, వివేక్ సాగర్ సంగీతంలో ప్రతిభ, హోమేష్ చడలవాడ వ్యాపార, వినూత్నతలో ప్రతిభ పర్ణశాల యూత్ ఎక్సలెన్స్ అవార్డ్స్ 2025 అందుకున్నారు. ఈ కార్యక్రమం యువతలో సాంస్కృతిక, సాంకేతిక, సృజనాత్మకతలను ప్రోత్సహిస్తూ ముగిసింది.

# రైతుభరోసా దరఖాస్తుకు

# ఈనెల 18 తుదిగడువు

### - మండల వ్యవసాయాధికారిణి అరుణకుమారి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూన్ 17): రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న రైతుభరోసా పథకానికి ఈనెల 5లోగా కొత్తగా పట్టదారు పాసుబుక్కులు పొందిన రైతులంతా దరకాస్తు చేసుకోవాలని మాడ్గుల మండల వ్యవసాయాధికారిణి డి.అరుణకుమారి తెలిపారు. మండలంలోని 7 వ్యవసాయ క్లస్టర్ల పరిధిలో కొత్తగా పట్టదారు పాసుబుక్కులు పొందిన రైతుభరోసా పథకానికి 546మంది రైతులు అర్హులుగా వున్నట్లు ఆమె తెలిపారు. ఈమేరకు మంగళవారం ఏ.ఓ అరుణకుమారి రైతుభరోసాకు దరకాస్తు వివరాలు వెల్లడిస్తూ ఈ పథకానికి దరకాస్తు చేసుకునే రైతులు దరకాస్తు ఫారంతో పాటు తమ పట్టాదారు పాస్‌బుక్కు జిరాక్స్, ఆధార్‌కార్డు జిరాక్స్, బ్యాంకు పాస్‌బుక్కు జిరాక్స్ ప్రతులను ఈనెల 18లోగా ఆయా క్లస్టర్లకు చెందిన వ్యవసాయ విస్థరణాధికారులకు అందజేయాలని, గతంలో రైతుభరోసాకు దరకాస్తు చేసుకున్నవారు కొత్తగా దరకాస్తు చేసుకోవాల్సిన పనిలేదని ఏఓ అరుణకుమారి వివరించారు. రైతులంతా ఈ అవకాశాన్ని సద్వినియోగ ం చేసుకోవాలని ఆమె కోరారు.

# సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

### వైసీపీ శమంత ప్రభాకర్ రెడ్డి



కందుకూరు, మేజర్ న్యూస్ (జూన్ 17): రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని వైఎస్ ఎంపీపీ గంగుల శమంత ప్రభాకర్ రెడ్డి అన్నారు. మంగళవారం కందుకూరు మండలం నేదునూరు, మన్నెగూడ గ్రామాలలో కిచ్చన్నగారి లక్ష్మా రెడ్డి ఆదేశాల మేరకు యూత్ కాంగ్రెస్ కందుకూరు మండల అధ్యక్షులు సౌడపు వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో యూత్ కాంగ్రెస్ గ్రామ కమిటీలను ఎన్నుకున్నారు. గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగామలగల మహేందర్, ఉపాధ్యక్షులు ఆదిరాల సుధాకర్,గుమ్మడి సాయి కిరణ్ రెడ్డి, జనరల్ సెక్రటరీ యండి సోహైల్ బేగ్,కుక్క మహేష్,సోషల్ మీడియా ప్రెసిడెంట్ బైకం లోకేష్ యాదవ్, మాన్యగూడ గ్రామ యూత్‌వరికుప్పల శివకుమార్,వైస్ ప్రెసిడెంట్ ఎగిరిశెట్టి గణేష్, వరికుప్పల శివకృష్ణ, ప్రధాన కార్యదర్శి వలిగే చింటూ, భానువత్ ప్రేమ్ కుమార్, సోషల్ మీడియా ప్రెసిడెంట్ వరికుప్పల శ్రీనివాస్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ గంగుల శామంత ప్రభాకర్ రెడ్డి, కందుకూరు మండలం కోఆర్డినేటర్ యండి అఫ్జల్ బేగ్, ఏఎంసి డైరెక్టర్ అంకగల పుష్ప దర్శన్, సింగిల్ విండో డైరెక్టర్ సాదా పాండురంగారెడ్డి,ఇంద్రమ్మ కమిటీ డైరెక్టర్ ఎన్ నాగరాజు, గ్రామ అధ్యక్షులు బొర్ర సురేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వి బాబు, ఏ శంకర్,యండి అజారుద్దీన్,ఎన్ శ్రీరాములు, శివాని రాజు, యండి అమ్రోజ్, ఏ పాండు,బి శంకర్, ఏ మహేందర్, ఏ శ్రీను,కుక్క ప్రకాష్,సాటు జంగిలి,కుక్క రాజు, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# యువకుడి అదృశ్యంపై పోలీసులకు ఫిర్యాదు



కేశంపేట, మేజర్‌న్యూస్ (జూన్ 17): కేశంపేట మండలం కొత్తపేట గ్రామానికి చెందిన మామిడి శివ (32) కనిపించుకుండా పోవడంపై కుటుంబసభ్యులు మంగళవారం ఫిర్యాదు చేసినట్లు సిఐ నరహరి తెలిపారు. ఆయన కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన మామిడి అంజయ్యగౌడ్-అనసూయ దంపతులకు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. అందులో పెద్ద కుమారుడు శివ షాద్‌నగర్ సివిఆర్ న్యూస్ ఛానల్ రిపోర్టర్‌గా పనిచేస్తున్నాడు. శివకు భార్య, ఇద్దరు పిల్లలున్నారు. గత కొంతకాలంగా శివ ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతూ మనస్థాపానికి గురై ఈ నెల 12న ఇంట్లో నుంచి ఎవరికి చెప్పకుండా వెళ్లిపోయినట్లు తెలిపారు. శివ ఆచూకి కోసం బంధువులు, పరిసర ప్రాంతాల్లో ఎంత వెతికినా కనిపించకపోవడంపై అతని తల్లి మామిడి అనసూయ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు సిఐ తెలిపారు.

# రైల్వే సేఫ్టీ ఎక్సలెన్స్ అవార్డ్ ఆఫ్ ది ఇయర్ దక్కించుకున్న ఎల్ అండ్ టి మెట్రో రైల్




హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి: భారతీయ రైలు మెట్రో మౌలిక సదుపాయాల రంగ వృాఎద్ధికి దోహదపడిన సంస్థలను సత్కరించేందుకు ఈటీ ఇన్ఫ్రా రైల్ అవార్డుల కార్యక్రమం నిర్వహించారు. న్యూఢిల్లీలో జూన్ 13న నిర్వహించిన ప్రతిష్టాత్మక ఎకనమిక్ టైమ్స్ ఇన్ఫ్రా రైల్ షో 2025లో రైల్వే సేఫ్టీ ఎక్సలెన్స్ అవార్డ్ ఆఫ్ ది ఇయర్ పురస్కారాన్ని దక్కించుకున్నట్లు తెలిపేందుకు ఎల్ అండ్ టి మెట్రో రైల్ (హైదరాబాద్)లిమిటెడ్ సంతోషిస్తోంది. భద్రత, సుస్థిరత, సాంకేతికత, డిజిటల్ ఆవిష్కరణలు,అర్బన్ కనెక్టివిటీలో అగ్రగాములుగా నిలుస్తూ,దేశీయంగా రైల్ఆధారిత మొబిలిటీ భవిష్యత్తును తీర్చిదిద్దుతున్న సంస్థల కు పురస్కారాలు అందజేయబడ్డాయి. జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడమనేది హైదరాబాద్ మెట్రో రైల్కు ఎంతో గర్వకారణమైన మైలురాయి లాంటిది. సురక్షితమైన, విశ్వసనీయమైన, ప్రపంచ స్థాయి అర్బన్ ట్రాన్సిట్ సొల్యూషన్స్ను అందించడంపై సంస్థకు గల నిబద్ధతకు ఇది నిదర్శనంగా నిలుస్తుంది. ప్రయాణికుల భద్రత, సమగ్ర రిస్క్ మేనేజ్మెంట్ విధానాలు,సాంకేతిక ఆవిష్కరణల పై ప్రధానంగా దృాఎష్టి పెట్టిన హైదరాబాద్ మెట్రో రైల్ దేశవ్యాప్తంగా అగ్రగామి మెట్రో సిస్టమ్లతో పోటీ పడి ఈ పురస్కారాన్ని దక్కించుకుంది. సాధించిన విజయాలకు గుర్తింపు మాత్రమే కాదు.అర్బన్ మొబిలిటీ భవిష్యత్తును మరింతగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత మాపై ఉందని గుర్తు చేసింది.ఎల్ అండ్ టీ మెట్రో రైలు కి భద్రత అనేది కేవలం ఒక మైలురాయిలాంటిది కాదు,ప్రతి నిర్ణయం, ప్రతి ఆవిష్కరణ, మేము తోడ్పాటునందించే ప్రతి ప్రయాణానికి మార్గదర్శకంగా నిలిచే ఆలోచనా ధోరణి.నిర్దిష్ట లక్ష్యాల సాధనకు తోడ్పడే భాగస్వామ్యాలు,అంకితభావం అనేవి భారతదేశం లో మొబిలిటీని పునర్నిర్వచిస్తాయన్న మా నమ్మకాన్ని ఇలాంటి అవార్డులు పునరుద్ఘాటిస్తాయని పురస్కారం అందుకున్న సందర్భంగా ఎల్ అండ్ టి మెట్రో రైలు హైదరాబాద్, ఎండీ,సీఈవో కేవీబీ రెడ్డి తెలిపారు.ఫ్యూచర్ ఆఫ్ అర్బన్ రైల్ అండ్ స్మార్ట్ స్టేషన్స్ – ట్రాన్స్ఫార్మింగ్ అర్బన్ మొబిలిటీ అనే అంశంపై జరిగిన ప్యానెల్ డిస్కషన్లో కేవీబీ రెడ్డి తన అనుభవాలను, తదుపరి తరం ట్రాన్సిట్కి సంబంధించి మెట్రో రైలు విజన్ వివరాలను వివరించారు.టెక్నాలజీ, ప్రయాణికులు సౌకర్యమే లక్ష్యంగా సర్వీసులు అందించడం, ఎప్పటికప్పుడు సేవలను మెరుగు పర్చుకోవడమనేది సమయ పాలన,భద్రత, విశ్వస నీయతలో అత్యుత్తమ ప్రమాణాలను సాధించడం లో హైదరాబాద్ మెట్రోకి ఏ విధంగా తోడ్పడ్డాయో కేవీబీ రెడ్డి వివరించారు. క్లియరెన్సుల్లో జాప్యాలు, ఆర్థిక అనిశ్చితులువంటి సవాళ్లను ప్రస్తావిస్తూ పాలసీ పరంగా పటిష్టమైన మద్దతు,రిస్కులను సమానంగా పంచుకునే పరిస్థితులు ఎంతో అవసరమని ఆయన తెలిపారు. అలాగే నవకల్పనలు, పర్యావరణహితమైన విధంగా మౌలిక సదుపాయాల వృాఎద్ధికి మరింతగా ప్రభుత్వ–ప్రైవేట్ భాగస్వామ్యం అవసరమని పేర్కొన్నారు.

# తదుపరి తరం హైరైజ్ భవనాలపై జాతీయ సదస్సు హైదరాబాద్‌లో



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : శాస్వతమైన నిర్మాణాలకు ప్రాధాన్యం పెరుగుతున్న కాలంలో, హరిత భవిష్యత్ దిశగా ప్రముఖ సివిల్ ఇంజనీర్లు, నిర్మాణ నిపుణులు, విధాన నిర్ణేతలు హైదరాబాద్లో భేటీ కానున్నారు. జూలై 11, 12 తేదీల్లో గచ్చిబౌలిలోని ఈఎస్సై సెంటెనరీ కన్వెన్షన్ సెంటర్లో అసోసియేషన్ ఆఫ్ కన్సల్టింగ్ సివిల్ ఇంజినీర్లు (ఇండియా) ఏసిసిఈ(ఐ) హైదరాబాద్ కేంద్రం ఆధ్వర్యంలో నెక్స్ట్–జెన్ హైరైజ్ బిల్డింగ్స్ అడ్వాన్స్మెంట్స్ ఇన్ కాంపోజిట్ అండ్ స్టీల్ స్ట్రక్చర్స్ అనే అంశంపై జాతీయ సదస్సు నిర్వహించనున్నారు. దేశవ్యాప్తంగా 800 మందికి పైగా ప్రతినిధులు హాజరయ్యే ఈ రెండు రోజుల సదస్సులో, హైరైజ్ నిర్మాణ రంగానికి సంబంధించిన అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం, పరిణామాలు, స్థిరతపై నిపుణులు వివిధ అంశాలపై చర్చించనున్నారు. పట్టణ ప్రాంతాలలో ఎత్తైన భవనాల అవసరం పెరుగుతున్న తరుణంలో, ఈ సదస్సు పర్యావరణ అనుకూల నిర్మాణాలపై దృాఎష్టి సారించనుంది. వినూత్న నిర్మాణ పదార్థాల వాడకం, ప్రకృాఎతి వైపరీత్యాల నుంచి భద్రత, మన్నిక, డిజిటల్ డిజైన్ టూల్స్, గ్రీన్ బిల్డింగ్ నిబంధనలపై విశేష దృాఎష్టి పెట్టనున్నారు. కాంపోజిట్, స్టీల్ నిర్మాణాలలో తాజా పరిజ్ఞానం, ప్రాచుర్యంలో ఉన్న వాస్తవాలు, అమలులో ఉన్న ఉత్తమ పద్ధతులపై వివరాలు అందించనున్నారు. ఈ సందర్భంగా ఏసిసిఈ(ఐ) సౌత్ ప్రెసిడెంట్ రాజ్కుమార్ కచర్ల మాట్లాడుతూ, ఇది భవన నిర్మాణం మాత్రమే కాకుండా, భవిష్య తరాల కోసం పర్యావరణ స్నేహపూర్వక మౌలిక వేదికను సిద్ధం చేసే ప్రక్రియ. పట్టణాభివృాఎద్ధికి పునర్ నిర్వచనం ఇస్తూ, ఇంజనీర్ల భవిష్య నిర్మాణ నైపుణ్యాన్ని ఈ వేదికలో పంచుకుంటాం అని తెలిపారు. ఏసిసిఈ(ఐ) పూర్వ అధ్యక్షులు కాశీరామ్ అడెపు మాట్లాడుతూ, ఇది పట్టణ కేంద్రాలలో వేగంగా పెరుగుతున్న వర్టికల్ వృాఎద్ధికి తగిన నిర్మాణ నిపుణతను అందించేందుకు సరైన వేదిక. యువ ఇంజనీర్లకు ప్రేరణనిచ్చేలా ఉంటుంది అని పేర్కొన్నారు. వైస్ చైర్మన్ భీమ్ రావు జాలిగామ మాట్లాడుతూ, ఇది తెలివైన పట్టణాభివృాఎద్ధి దిశగా శక్తివంతమైన అడుగు. నూతన ఆవిష్కరణలతో స్థిరమైన అభివృాఎద్ధిని సాధించేందుకు ఇది దోహదపడుతుంది అని వివరించారు. గౌరవ కార్యదర్శి సి. రమేష్ మాట్లాడుతూ, ఇది జ్ఞాన భాగస్వామ్యానికి, పరిశోధనలకు వేదిక. సహకారానికి దోహదంగా ఉంటూ, పర్యావరణ పరిరక్షణకు దోహదపడే మార్గాలను సూచిస్తుంది అని అన్నారు. ఈ సదస్సుకు ముందస్తు రిజిస్ట్రేషన్లు జూన్ 25 వరకు అందుబాటులో ఉంటాయి. సభ్యులకు, విద్యార్థులకు, అనుబంధ సంస్థల ప్రతినిధులకు ప్రత్యేక రాయితీలు వర్తిస్తాయి. ఈ సదస్సుకు టైటిల్ స్పాన్సర్గా జై రాజ్ స్టీల్ అటూట్ వ్యవహరిస్తోంది. కిర్బీ బిల్డింగ్ సిస్టమ్స్, యూనిటెక్ స్ట్రక్చరల్ సిస్టమ్స్ లిమిటెడ్ సంస్థలు మద్దతుదారులుగా వ్యవహరిస్తున్నాయి. హైరైజ్ భవనాల నిర్మాణంలో మార్గదర్శకత్వం వహించాలనుకునే ప్రతి ఇంజనీర్, ఆర్కిటెక్ట్, విధాన నిర్ణేతకు ఈ సదస్సు ఒక మైలురాయిగా నిలవనుంది.

# మౌలిక వసతుల కల్పనకు కృషి : శంభీపూర్ క్రిష్ణ



దుండిగల్ మేజర్ న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కారంతోపాటు, ప్రజా అవసరాలకు అనుగుణంగా మరిన్ని మౌలిక వసతులు కల్పించేందుకు శాయశక్తుల కృాఎషి చేస్తున్నామని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ అన్నారు. మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణని నియోజకవర్గానికి చెందిన పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, సంక్షేమ సంఘాల సభ్యులు, కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలిశారు. స్థానికులు మాట్లాడుతూ తమ ప్రాంతాలలో నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ సందర్బంగా శంభీపూర్ క్రిష్ణ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టి అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కె.పి వివేకానందల దృాఎష్టికి తీసుకెళ్లి వారి సహాయ సహకారాలతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృాఎషి చేస్తామన్నారు.

## మౌలాలిలో ఘనంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుక








మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకను మౌలాలిలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. మౌలాలి చౌరస్తా, మౌలాలి జెడ్ పీ హెచ్ స్కూల్, గాంధీ నగర్ లలో కేక్ కటింగ్ చేశారు.పేదలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాలలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు అమీనుద్దీన్, భాగ్యానంద్ రావు, ఉస్మాన్, ఆదినారాయణ, ఎస్ కె బాబా, దుం బాల సత్తయ్య, గద్వాల వంశీ ముదిరాజ్, హబీబుద్దీన్,బుద్ధి నర్సింగ్ రావు,సాధిక్ , దుర్గేష్, ఇరుగు బాలస్వామి, రాందాసు రాజు, ఏర్పుల మదన్ మూర్తి, జానకీ రాంసాగర్, చింతల కృాఎష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ పుట్టినరోజు సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు




జీడిమెట్ల మేజర్ న్యూస్ : కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ పుట్టినరోజు సందర్భంగా మంగళవారం అభిమానులు, పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గాజులరామారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కూన శ్రీశైలం గౌడ్ జన్మదిన వేడుకలు సందర్భంగా రాజకీయ ప్రముఖులు, నాయకులు, కార్యకర్తలు, నియోజకవర్గ ప్రజలు కేక్ కట్ చేయించి శాలువాలతో సత్కారించి బొకేలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన రక్తదాన శిభిరంలో పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ తన పుట్టినరోజు సందర్భంగా పార్టీ శ్రేణులు అభిమానులు చేపట్టిన పలు సేవా కార్యక్రమాలు తనకు ఎంతో సంతోషాన్ని ఇచ్చాయని తెలిపారు. ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృాఎషి చేస్తానని తెలిపారు. ప్రజాసేవకే తన జీవితం అంకితం అని తెలిపారు.